నేటి దినపత్రిక
# సూర్య
శుక్రవారం 9 ఫిబ్రవరి 2024 పేజీలు 12
అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్



# రూ.1600 కోట్లతో..
## ఆలయాల అభివృద్ధి

- దేవాదాయ శాఖలో విప్లవాత్మక సంస్కరణలు
- దేవాలయాల ఉద్యోగులకు పదోన్నతులు
- ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్ళ పాలనలో దేవదాయ, ధర్మాదాయ శాఖలో తీసుకొచ్చిన విప్లవాత్మకమైన సంస్కరణలు దేవదాయ శాఖలో ఒక సువర్ణాధ్యాయం అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. వెలగపూడి సచివాలయంలో మంత్రి ఛాంబరులో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గడచిన ఐదేళ్ళ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన సమర్ధవంతంగా జరిగిందని, అర్హులైన పేదలందరికీ లబ్ధి చేకూరిందన్నారు. ఇచ్చిన హామీలను మిగతా 2లో

## ఇది మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ



- ప్రజల పొలాలు, స్థలాలను కబ్జా చేస్తోన్న వైసీపీ ప్రభుత్వం
- పాలన అవసరమా లేదో ప్రజలు ఆలోచించాలి
- పీసీసీ చీఫ్ వైఎస్.షర్మిల విమర్శ

● వివరాలు 2లో

### అభివృద్ధి నాదే..
## టికెట్ నాదే..

- పెడన నియోజకవర్గంలో ఓటు అడిగే హక్కు నాకు మాత్రమే ఉంది
- తెలుగుదేశం - జనసేన ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తా
- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్



**కృత్తివెన్ను ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ :** పెడన నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిన ఘనత నాదేనని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేద వ్యాస్ పేర్కొన్నారు. గురువారం కృత్తివెన్ను మండలంలో పర్యటించిన ఆయన తన హయాంలో అభివృద్ధి చేసిన పనులను చూపిస్తూ తన్మయం చెందారు. తొలుత సీతనపల్లి వద్ద ఉన్న 50 ఎకరాల మెగా రక్షిత మంచినీటి పథకం చెరువును పరిశీలించి ఈ పథకం కోసం విశేషమైన కృషి చేసినట్లు తెలిపారు. అనంతరం లోసరి పల్లిపాలెం ఉప్పుటేరుపై వంతెన నిర్మాణాన్ని 2



### ఇసుక పాలసీ పేరుతో
# పెద్ద స్కాం

- ఇవాళ ఇసుక దొరికే పరిస్థితి ఎక్కడైనా ఉందా?
- ఇసుక పేరుతో అక్రమంగా వందల కోట్లు దోచుకుంటున్న ప్రభుత్వం
- పెత్తందారులు, పేదలు అంటూ ఈ ప్రభుత్వం మోసం చేస్తోంది
- ఓ పెద్దసారు నడిపే షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ కంపెనీ పేరుతోనూ అవినీతి కార్యకలాపాలు
- ఎంపీ వల్లభనేని బాలశౌరి ఆరోపణ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** రాష్ట్రంలో ఇసుక మాఫియా రోజురోజుకీ పేట్రేగిపోతోందని జనసేన నాయకులు, మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి మండిపడ్డారు. రాష్ట్రంలో ఇసుక పాలసీ మాటున జరుగుతున్న స్కాంకు సంబంధించిన విషయాలను మీడియాకు ఆయన వివరించారు. ఈ అంశంపై ఎంపీ బాలశౌరి గుంటూరులోని తన 2లో

## సిలంబంలో.. తెలుగు కీర్తికి సలాం

ఎస్‌పీఎల్‌లో పతకాలు సాధించిన చిన్నారులకు కలెక్టర్ ఢిల్లీరావు అభినందనలు




● వివరాలు 2లో



## చంద్రబాబును నమ్మి మోసపోవద్దు

ఆసరా చెక్కు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొడాలి నాని

● వివరాలు 2లో

(మొదటిపేజీ తరువాయి)

## అభివృద్ధి నాదే.. టికెట్ నాదే..

దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో పోరాడి తీసుకొచ్చానని వివరించారు. చిన గొల్లపాలెం పడతడిక మధ్య దివికి తన హయాంలోనే వంతెనకు నిధులు మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. చిన్న గొల్లపాలెం దీవికి పది కిలోమీటర్ల మేర ప్రధాన రహదారిని ఏర్పాటు చేసిన ఘనత కూడా తనదేనని ఆయన తెలిపారు. చిన్న గొల్లపాలెం దీవి కోతకు గురవుతున్న సమయంలో ఉప్పుటేరు సముద్రంలో కలిసే చోట పూడికతీత పనులు చేయించి దీవి కోతకు గురి కాకుండా చేయడం జరిగిందన్నారు. తను ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆయన వివరించారు. నా హయాంలో జరిగిన అభివృద్ధి తర్వాత మండలంలో గడచిన 15 సంవత్సరాలలో అభివృద్ధి జరగలేదన్నారు. ఎంతో అభివృద్ధి చేసిన నాకు మాత్రమే పెడన నియోజకవర్గంలో ఓటు అడిగే హక్కు ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తన హయాంలో రెండు పంటలకు నీరు అందించడం జరిగిందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రహదారుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఎక్కడ అభివృద్ధి కానరావడం లేదన్నారు. పంట కాలువకు తాగు, సాగు నీరు రాక రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడున్న నాయకులకు సాగునీరు మీద అవగాహన లేదన్నారు. 2019 సంవత్సరంలో చంద్రబాబు నాయుడు మాట మీద గౌరవంతో పోటీ నుంచి తప్పుకున్నానని 2024 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు తనకు తప్పకుండా న్యాయం చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు పెడన నియోజకవర్గానికి తెలుగుదేశం, జనసేన పార్టీలు ఎటువంటి అభ్యర్థులను ప్రకటించలేదని ఆ రెండు పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా త్వరలో మీ ముందుకు రాబోతున్నానని మీరందరూ ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నడకుదిటి బ్రహ్మం, శీతల తాతాజీ, పుప్పాల నరసింహ రావు, కొప్పర్తి బాబి, శివ, బస్వాని నీలాజలం, కాగిత చంటి, చీలంకుర్తి పృథ్వి ప్రసన్న, జనసేన జిల్లా కార్యదర్శి నాగబాబు, చిట్టికినేని మోహన్ రావు,బోలిశెట్టి శ్రీనువాసు, చామన గంగాజలం,కాజా మణికంఠ,రాయపురెడ్డి సూరీబాబు,మానేపల్లి శ్రీనివాస్,అడబాల దాసు, జంపాని కోటయ్య,రేపల్లి పండు,షేక్ మౌలాలి.

## ఇది మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ప్రజల పొలాలు, స్థలాలను వైసీపీ ప్రభుత్వం కబ్జా చేస్తోందని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల ఆరోపించారు. ఇలాంటి పాలన అవసరమో లేదో ప్రజలు ఆలోచించాలన్నారు. గుంటూరు జిల్లా తెనాలి మండలం కొలకలూరులో గురువారం ఆమె పర్యటించారు. "సంక్షేమం పేరిట ఒక చేత్తో మట్టిచెంబు ఇచ్చి.. ఇంకో చేత్తో వెండి చెంబు తీసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలో మద్యం వల్ల చనిపోయే వారు ఎక్కువ. ఏటా జాబ్ క్యాలెండర్ అన్నారు.. మాట తప్పారు. మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ.. ఇది ఎన్నికల స్టంట్ మాత్రమే. ఉద్యోగాలు లేక యువత రాష్ట్రం వదిలిపోతున్నారు. పేదలకు 25 లక్షల ఇళ్లు కట్టిస్తానన్న జగన్.. ఒక్క ఇల్లు అయినా కట్టారా? రానున్న ఎన్నికల్లో రాష్ట్రం, మీ బిడ్డల భవిష్యత్తు గురించి ఆలోచించి ఓటెయ్యండి. చెత్త ఆలోచన ఉన్న ప్రభుత్వం పోతేనే రాష్ట్రం బాగుపడుతుంది. ఏపీకి కాంగ్రెస్ మాత్రమే ప్రత్యేక హోదా ఇస్తుంది. రాహుల్‌గాంధీ మొదటి సంతకం దానిపైనే" అని షర్మిల చెప్పారు.

# రూ.1600 కోట్లతో ఆలయాల అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

అన్నింటిని అమలు చేసిన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శించడం బాధాకరమన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో అనేక దేవాలయాలను కూల్చేయగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వాటిన్నంటిని పునరుద్ధరించడమే కాకుండా 4500 కొత్త ఆలయాలను నిర్మించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 1600కోట్ల వ్యయంతో ప్రముఖ దేవాలయాల అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. శ్రీశైలం దేవాలయంలో భక్తులకు సౌకర్యం కల్పించే దిశగా సాల మండపాలు నిర్మాణాలను త్వరలో ప్రారంభించనున్నామని తెలిపారు. విజయవాడలో ఇటీవల జరిగిన మహాలక్ష్మి యజ్ఞం ఫలితంగా కేంద్రం నుంచి నిధులు వర దల్లా పారాయన్నారు. 2018 వరకు 1621 దేవాలయాలకు మాత్రమే ధూప దీప నైవేద్యాల సౌకర్యం ఉండేదని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 10వేల దేవాలయాల వరకు ధూపదీప నైవేద్యాలు జరిగేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. హిందూ ధర్మం గొప్పతనాన్ని తెలియజేసే విధంగా హిం దూ ధర్మ ప్రచార పరిషత్ ద్వారా వార, మాసోత్సవాలను నిర్వహిస్తున్నా మన్నా రు. అర్చక వెల్ఫేర్ బోర్డు, ఆగమ సలహామండలి, అర్చక ట్రైనింగ్ అకాడమీని ఏర్పాటు చేశామన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం స్ఫూర్తిగా తీసుకుని రా ష్ట్రంలోని ప్రముఖ ఆలయాల్లో ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ సౌకర్యం కల్పించే వి ధంగా సాఫ్ట్‌వేర్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నామని పేర్కొన్నా రు. అలాగే ఆన్‌లైన్ బుకింగ్ కోసం యాప్‌ను కూడా రూపొందించామన్నారు. దేవాలయాల భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడుకునేందుకు కమిటీని ఏర్పాటు చేశామన్నారు. ఎండోమెంట్ ఆస్తుల లీజు గడువు ముగిశాక ఖాళీ చేసే విధం గా ఒక చట్టాన్ని అమల్లోకి తెచ్చామన్నారు. ఆ చట్టం ప్రకారం వారిని ఖాళీ చే సేలా చర్యలు తీసుకుంటుందన్నారు. అర్చకులు పనిచేసే దేవాలయాల పరి ధిలో వారికి ఇళ్ళ స్థలాలు కేటాయించామన్నారు. అందులో భాగంగా ఇళ్ళు లే ని పేద అర్చకులకు ఇళ్ళు మంజూరు చేశామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దేవాలయాల ఉద్యోగులకు పదోన్నతులు కల్పించామని చెప్పారు. చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పదోన్నతులు కల్పించడమే కా కుండా ఆలయాల నిర్మాణాలలో క్వాలిటీని పెంచేందుకు ఇంజనీర్లను నియమి స్తున్నామన్నారు. ప్రీ ఆడిట్ సిస్టంను అమల్లోకి తెచ్చింది వైసీపీ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయాల ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంపు, పదోన్నతులు కల్పించిన సందర్భాన్ని పురస్కరించుకుని పలు దేవా యాలకు చెందిన ఉ

# ఇసుక పాలసీ పేరుతో పెద్ద స్కాం

(మొదటిపేజీ తరువాయి)

కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వం ఇసుక విధానాలపై, అవినీతి అక్రమాలను ఎండగట్టారు. తమది పేదల ప్రభుత్వం అని చెప్పుకుంటూనే అసలు ప్రజలుకు ఇసుక దొరకని పరిస్థితికి తీసుకొచ్చారని ఎంపీ బాలశౌరి ఆరోపించారు. పెత్తందారులు, పేదలు మధ్య యుద్ధం అని చెబుతూ.. ఇసుక పేరుతో అక్రమంగా ప్రభుత్వం దోచుకుంటోందని అన్నారు. ఒక కార్పొరేట్ సంస్థ ద్వారా పేదలకు అందాల్సిన ఇసుక అంతా పెత్తందారులకు దోచిపెడుతున్నది వాస్తవం కాదా అని ఎంపీ ప్రశ్నించారు. చాలా వరకు ఇసుక రీచ్‌లకు అనుమతులు లేవని దీంతోపాటు అక్కడ కేవలం నగదు ట్రాన్సాక్షన్ చేస్తున్నారని ఆరోపించారు. తమిళనాడులో ఇదే విధంగా స్కాంకు పాల్పడితే.. అక్కడ ఇసుక పాలసీపై ఈడీ విచారణ చేసి.. అయిదు గురు కలెక్టర్లపై కేసులను నమోదు చేశారని ఎంపీ బాలశౌరి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తాము చేసే అవినీతి బాగోతం ఎవరికీ తెలియదు అన్నట్లు వ్యవహరిస్తోందని,, నేడు సాంకేతికత ఎంతో అభివృద్ధి చెందిందని తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని ఎంపీ స్పష్టం చేశారు. తమిళనాడులో కూడా ఈడీ అయిదు రకాల టెక్నాలజీలను ఉపయోగించి ఇసుక పాలసీపై విచారణ చేపట్టిందని ఎంపీ తెలిపారు. అక్కడి ప్రభుత్వం 195 హెక్టార్లకు అనుమతులు ఉంటే.. దాదాపు వెయ్యి హెక్టార్లలో తవ్వకాలు జరిపారని, రూ.4730 కోట్లు ఆదాయం ప్రభుత్వ చూపించాల్సి ఉండగా.. కేవలం 36 కోట్లు మాత్రమే చూపించడంతో ఈడీ అయిదుగురు కలెక్టర్లపై చర్యలు తీసుకుందని ఎంపీ తెలిపారు. ఇదే అంశంపై తమిళనాడు ప్రభుత్వం కూడా కోర్టుకు వెళ్లగా.. ఎలాంటి ప్రయోజనం లేదని ఈడీ అధికారులు Credible scientific evidence క్రెడిబుల్ సైంటిఫిక్ ఎవిడెన్స్, డ్రోన్‌లు, LiDAR (Light Detection and Ranging Survey), లైట్ డిటెక్షన్ అండ్ రెంజింగ్ సర్వే Bathymetric Survey బాతీ మెట్రిక్ సర్వే, Satellite Imagery Processing శాటిలైట్ ఇమేజరీ ప్రాసెసింగ్ అనే పద్ధతుల ద్వారా ఇసుక పాలసీలో జరిగిన స్కాంను బయటకు తీశారని ఎంపీ తెలిపారు. తమిళనాడులో జరిగిన విధంగానే ఏపీలో కూడా ఈడీ,సీబీఐ ఇతర ఏజెన్సీలు అన్నీ త్వరలో ఇసుక రీచ్‌ల వివరాలు తీసుకుని అధికారులపై చర్యలు తీసుకుంటుందని ఇప్పటికైనా అధికారులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

**జనసైనికులపై దాడులు చేయడం దారుణం..**

రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక దోపిడీని ఎండగడుతున్న జనసైనికులపై అధికార వైసీపీ దాడులకు పాల్పడటం దారుణమని ఎంపీ బాలశౌరి మండిపడ్డారు. ఇసుక దోపిడీని శాటిలైట్ సాంకేతికతలో అధికారులు ఎప్పటికప్పుడు డేటాను సేకరిస్తోందని దాడులు చేసినంతమాత్రానా ఏం చేయ్యలేరని అన్నారు.

ఓ పెద్దసారు నడిపే షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ కంపెనీ పేరుతోనూ అవినీతి కార్యకలాపాలు సాగిస్తున్నారని ఎంపీ బాలశౌరి ఆరోపించారు. షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ కంపెనీ ద్వారా పక్కరాష్ట్రాలతో పోలిస్తే.. అధిక ధరకు స్మార్ట్‌మీటర్లు, ట్రాన్సాఫారంల కొనుగోళ్ల రాష్ట్ర ప్రభుత్వ చేస్తోందని దీని ద్వారా కూడా పెద్ద స్కాం జరుగుతోందని అన్నారు. ఇక అదే కంపెనీకి రాయితీ కింద విద్యుత్తును ప్రభుత్వ ఇస్తోందని అన్నారు. అదే పేదలకు ఇప్పటికే రెండు మూడు సార్లు విద్యుత్తు ధరలను పెంచిన ఈ ప్రభుత్వం తన అస్మదీయ కంపెనీకి రాయితీపై విద్యుత్తు సరఫరా చేయాల్సిన అవసరం ఏముందని ఎంపీ ప్రశ్నించారు. తనపై విమర్శలు మానుకుని అడిగిన ప్రశ్నలకు, ఇసుక పాలసీ విధానాలకు నేరుగా నాయకులు సమాధానం చెప్పాలని అన్నారు.

## చంద్రబాబును నమ్మి మోసపోవద్దు

**మోసపూరిత హామీలతో మరోసారి ఓట్లు అడిగేందుకు వస్తున్నాడు**

**ఆసరా చెక్కు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొడాలి నాని**



**గుడివాడ, మేజర్ న్యూస్:** రైతు, డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తామని 2014లో హామీఇచ్చి నిండా ముంచిన చంద్రబాబును మరోసారి నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే కొడాలి నాని మహిళలు, రైతుల్ని కోరారు. గుడ్లవల్లేరు మండల పరిధిలో నాలుగో విడత ఆసరా చెక్కు పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. మండల పరిధిలోని 974 గ్రూపుల్లోని, 9577మంది అక్క చెల్లమ్మలకు 4వ విడత ఆసరా కింద విడుదలైన డ్వాక్రా రుణమాఫీ నగదు రూ. 9.76కోట్ల జంబో చెక్కును ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే డ్వాక్రా సంఘాల సభ్యులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ 2హామీలనే తుంగలో తొక్కి మరికొన్ని మోసపూరిత హామీలతో మరోసారి ఓట్లు అడిగేందుకు చంద్రబాబు, వారి గ్యాంగు వస్తున్నారని వచ్చేఎన్నికల్లో మరోసారి గట్టి గుణపాఠం చెప్పాలని కోరారు. ముఖ్యమంత్రిగా జగన్ రాష్ట్రానికి చేసిన అభివృద్ధి, ప్రజలకు చేసిన మంచిని గుర్తుంచుకుని వచ్చేఎన్నికల్లో మరోసారి గెలిపించుకోవాలని కోరారు. ప్రజలకు చెప్పుకోవడానికి ఏమీ లేక జనసేన, బీజేపీలతో చంద్రబాబు జతకట్టి మరోసారి కల్లబొల్లి మాటలు చెప్పేందుకు సిద్ధమయ్యాడన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తాను చేసిన చేసిన మంచిని చెప్పుకుంటూ ఎస్సీలు, బీసీలు, మైనార్టీలకు జగన్ పెద్దపీట వేశారన్నా రు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు 70% రాజకీయ పదవులు ఇచ్చిన ఘనత కూడా సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. ఎన్నికల తర్వాత పేద వర్గాలను పట్టించుకోని చంద్రబాబుకు, ఇచ్చినవే కాకుండా, హామీ ఇవ్వకున్నా పేదల సంక్షేమమే పరమావధిగా అనేక పథకాలను అమలు చేసిన జగన్ కూ, నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. ఈ విషయాలను గమనించి చంద్రబాబు, ఆయన గ్యాంగుకు వచ్చేఎన్నికల్లో మరోసారి గుణపాఠం చెప్పాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన కోలాట ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ ఉప్పాల హారిక, ఎంపీపీ సురేష్, వైస్ ఎంపీపీ సాయన రవి, వైసీపీ నాయకులు కోటప్రోలు నాగు, పాలేటి చంటి, ఉప్పాల రాము, పడమటి సుజాత, వేమవరం కొండలమ్మ దేవస్థానం చైర్మన్ శేషం గోపి, మాజీ చైర్మన్ తాళ్లూరు మాధవ, పిఏసిఎస్ అధ్యక్షుడు దుగ్గిరాల శేషుబాబు, వ్యవసాయ సలహా కమిటీ జిల్లా డైరెక్టర్ పెన్నేరు ప్రభాకర్, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, వైసిపి జిల్లా యూత్ అధ్యక్షుడు మెరుగు మాల కాళీ, ఎంపీటీసీ పెనుమాల పూర్ణిమ, రంగారావు, దుగ్గిరాల శేషుబాబు, దోకిపర్రు రామిరెడ్డి, వడ్లమన్నాడు గోపి, గుడే రవి, మండల పరిధిలోని వెలుగుమంది డ్వాక్రా సంఘాల మహిళలు, ప్రభుత్వ శాఖల అధికారులు, మండలంలోని వైసీపీ నాయకులు,, అభిమానులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

# సిలంబంలో తెలుగు కీర్తికి సలాం



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ :** భారతీయ యుద్ధ కళ సిలంబం (కర్రసాము)లో తెలుగు తేజాలు చూపిన ప్రతిభ చాలా గొప్పదని.. భవిష్యత్తులోనూ మరిన్ని విజయాలు అందుకుంటూ జిల్లా, రాష్ట్ర కీర్తిని దశదిశలా విస్తరించేందుకు కృషిచేయాలని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. దేశంలో తొలిసారిగా వరల్డ్ యూనియన్ సిలంబం ఫెడరేషన్ (డబ్ల్యూయూఎస్ఎఫ్).. జనవరి 26-28 వరకు మధురైలో నిర్వహించిన సిలంబం ప్రీమియర్ లీగ్‌లో రజతం, కాంస్య పతకాలు సాధించిన చిన్నారులు కోచ్ కె.సత్య శ్రీకాంత్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఎస్. డిల్లీరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు.. పతకాలు సాధించిన చిన్నారులను అభినందించి.. భవిష్యత్తులో నూ మరిన్ని విజయాలు సాధించాలంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. పురాతన యుద్ధ కళ అయిన సిలంబం ప్రత్యేక క్రీడలో విజయవాడ చిన్నారులు ప్రతిభ చూపడం మనందరికీ గర్వకారణమన్నారు. సిలంబంలో ప్రతిభావంతులను వెలికితీస్తున్న కోచ్ సత్య శ్రీకాంత్‌ను కలెక్టర్ డిల్లీరావు అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నేతృత్వంలో క్రీడా రంగ అభివృద్ధికి విశేష కృషిచేస్తోందని.. మౌలిక వసతులను అభివృద్ధి చేస్తూ.. వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తోందని తెలిపారు. కోచ్ సత్య శ్రీకాంత్ మాట్లాడుతూ సిలంబం ప్రీమియర్ లీగ్ (ఎస్‌పీఎల్)లో మొత్తం 228 జట్లు పాల్గొనగా.. విజయవాడ నుంచి మూడు జట్లు పాల్గొన్నట్లు తెలిపారు. అండర్-17 కేటగిరీలో బాలికల జట్టు రజతంతో పాటు రూ. 25 వేల నగదు బహుమతి, అండర్-10 బాలురు, బాలికల జట్టు కాంస్య పతకాలు కైవసం చేసుకున్నట్లు వివరించారు. జి.ప్రత్యూష, హియా ముఖేష్ జైన్, పి.రోషిని, పి.హారికలతో కూడిన అండర్-17 బాలికల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచి రజతంతో పాటు రూ. 25 వేల నగదు బహుమతి సాధించినట్లు వెల్లడించారు. వి.సాత్విక్, జి.సూర్య ప్రణవ్, ఎంఎన్‌వీడీ మోక్షిత్‌ల అండర్-10 బాలుర జట్టుతో పాటు మాన్య ముఖేష్ జైన్, పి.శ్రీరూప కార్తీక, పి.శ్రీకర లాస్యల అండర్-10 బాలికల జట్టు కాంస్య పతకాలు సాధించినట్లు కోచ్ సత్య శ్రీకాంత్ తెలిపారు.

# టీఎన్టీయూసీ నాయకులకు ఘన సన్మానం





**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గత నెల (జనవరి) 6న టెక్కలిలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చం నాయుడు, శ్రీకాకుళం ఎంపీ కింజరపు రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా ప్రారంభించిన యాత్ర ఈ నెల (ఫిబ్రవరి) 4వ తేదీన కుప్పం వరకు నిర్వహించి ముగించడం జరిగింది. గొట్టుముక్కల రఘురామరాజు మాట్లాడుతూ చంద్రన్న కార్మిక చైతన్య బస్సు యాత్ర రాష్ట్రవ్యాప్తంగా 106 నియోజకవర్గాల్లో 3,356 కిలోమీటర్లు ప్రయాణించి అన్ని రకాల కార్మికులను కలుసుకొని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని రాబోయే మన ప్రభుత్వంలో వాటి పరిష్కార దిశగా టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్ళేందుకు రాబోయే ప్రభుత్వంలో కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలియచేసారు. రెంటపల్లి శ్యామ్ మాట్లాడుతూ మేము టిఎన్టిసి ఆధ్వర్యంలో చేపట్టిన చంద్రన్న కార్మిక చైతన్య బస్సు యాత్రలో మాతో కలసి పాల్గొన్న టి ఎన్ టి యు సి నాయకులకు, కార్మికులకు, అన్ని నియోజకవర్గాల్లో యాత్రకు సహకరించిన నియోజవర్గ టిడిపి ఇన్చార్జిలకు టిడిపి కుటుంబ సభ్యులకు అన్ని అనుబంధ సంఘాల నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. చంద్రన్న కార్మిక చైతన్య బస్సు యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసిన సందర్భంగా అభినందిస్తూ టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోన్ - 3 ఇంచార్జ్ రెంటపల్లి శ్యామ్, ఆకుల సూర్యప్రకాష్, మ్నెకర ఆదిబాబు, లక్కీశెట్టి కనకారావు(సాయి), గొర్ల గోవింద్, శేషుబాబు, తుపాకుల రవణమ్మ, కనకారావు, మోహన్ తదితర టి ఎన్ టి యు సి నాయకులను టిఎన్‌టియుసి అనుబంద విభాగం విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ లోని తెలుగు నాడు వెహికల్ డిపో యూనియన్ కమిటీ సభ్యులు ఉదయ భాస్కర్, రాంబాబు, వెంకయ్య,రూబెన్ తదితర కార్మికులు సన్మానించారు.



## పుట్టగుంటలో కోటి90 లక్షలతో నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే కొడాలి నాని



**నందివాడ,మేజర్ న్యూస్:** నందివాడ మండలం పుట్టగుంట గ్రామంలో ఎమ్మెల్యే కొడాలి నాని బుధవారం రాత్రి పర్యటించారు. కోటి 90 లక్షల విధులతో నూతనంగా నిర్మించిన 33/11కేవి విద్యుత్ ఉప కేంద్రాన్ని ఎమ్మెల్యే కొడాలి నాని ప్రారంభించారు. తొలుత ఎమ్మెల్యే నానికు వైసీపీ శ్రేణులు, గ్రామస్తులు పుట్టగుంట సెంటర్లో ఘన స్వాగతం పలికారు. గ్రామ ప్రధాన వీధుల్లో పార్టీ శ్రేణులు, ప్రజానీకంతో కలిసి గ్రామస్తులకు అభివాదాలు చేస్తూ ఎమ్మెల్యే నాని ర్యాలీగా పర్యటించారు. గజమాలలు వేస్తూ, పూల వర్షం కురిపిస్తూ ఎమ్మెల్యే నానిపై పుట్టగుంటవాసులు తమ అభిమానాన్ని చాటుకున్నారు. పర్యటనలో భాగంగా భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్, స్వర్గీయ వైయస్సార్ విగ్రహాలకు ఎమ్మెల్యే నాని పూల మాలలు వెసి నివాళులర్పించారు. డ్వాక్రా సభ్యుల రుణమాఫీని నూరు శాతం అమలు చేసినందుకు ఎమ్మెల్యే కొడాలి నానితో కలిసి సీఎం జగన్ చిత్రపటానికి డ్వాక్రా మహిళలు క్షీరాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను కల్పించడంలో రాజి లేకుండా కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే నాని అన్నారు. పేద వర్గాలకు సీఎం జగన్ చేసిన మంచిని గుర్తించి సార్వత్రిక ఎన్నికల్లో, పెత్తందార్లకు బుద్ధి చెప్పాలని ప్రజానీకానికి ఎమ్మెల్యే కొడాలి నాని పిలుపునిచ్చారు. కృష్ణా జిల్లా స్థాయిలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర కబాడీ పోటీల్లో నందివాడ మండలం బాలికల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచి సత్తా చాటింది. బుధవారం రాత్రి పుట్టగుంట పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే కొడాలి నానిను జట్టు సభ్యులు కలవగా వారికి ఎమ్మెల్యే నాని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులందరికీ ఎమ్మెల్యే నాని ప్రత్యేకంగా ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశి భూషణ్, ఎంపీపీ పేయ్యల ఆదాం, జడ్పీటిసి కందుల దుర్గా కుమారి, వైస్ ఎంపీపీ పూడి సుధాకర్, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, సర్పంచ్ తెన్నేరు విజయ్ భాస్కర్ రెడ్డి, గుడివాడ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, వైసిపి యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, రాష్ట్ర కార్యదర్శి అద్దేపల్లి పురుషోత్తం, వైసిపి నాయకులు కందుల నాగరాజు, తోట నాగరాజు,విద్యుత్ శాఖ అధికారులు, మండలంలోని వైయస్సార్ తోకాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, సచివాలయ కన్వీనర్లు,గృహ సారధులు తదితరులు పాల్గొన్నారు.

## దేవినేని చంద్రశేఖర్‌కి యార్లగడ్డ నివాళులు



**గన్నవరం, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో మృతి చెందిన దేవినేని చంద్రశేఖర్ భౌతికకాయానికి గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ యార్లగడ్డ వెంకట్రావ్ నివాళులర్పించారు. గురువారం కంచికచర్ల లో చంద్రశేఖర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సోదరుని మృతితో విషాదంలో మునిగిపోయిన దేవినేని ఉమను వెంకట్రావ్ పరామర్శించి ధైర్యం చెప్పారు.

## దేవినేని చంద్రశేఖర్‌కు పలువురు ప్రముఖుల నివాళులు



**కంచికచర్ల ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ :** దివంగత మాజీ మంత్రి దేవినేని వెంకటరమణ, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావుల సోదరుడు దేవినేని చంద్రశేఖర్‌కు పలు పార్టీలకు చెందిన ప్రముఖులు నివాళులర్పించారు. గురువారం తెల్లవారుజామున హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో చంద్రశేఖర్ తుది శ్వాస విడిచారు. కంచికచర్లలోని వారి స్వగృహమునందు పలు పార్టీలకు చెందిన ప్రముఖులు దేవినేని చంద్రశేఖర్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాగా మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య, గన్నవరం ఇంచార్జ్ యార్లగడ్డ వెంకట్రావు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు లు చంద్రశేఖర్ భౌతిక కాయంపై తెలుగుదేశం పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ డాక్టరు మొండితో అరుణ్ కుమార్, మాజీమంత్రులు నెట్టెం రఘురాం, ఆలపాటి రాజా,కొల్లు రవీంద్ర, నక్కా ఆనందబాబు,మాజీ శాసనసభ్యులు దాసరి బలవర్ధనరావు, శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, బోడె ప్రసాద్, కేశినేని చిన్ని, బుద్ధ వెంకన్న, నాగుల్ మీరా, ఎంఎస్ బేగ్, చలసాని ఆంజనేయులు, ఆళ్ల గోపాలకృష్ణ, దేవినేని అవినాష్, గన్నె ప్రసాద్,పట్టాభి లు దేవినేని చంద్రశేఖర్ భౌతికాయానికి నివాళులర్పించి ఆయన అకాల మరణం విచారకరమని వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.





## బూమ్‌బాక్స్ 2వ ఎడిషన్‌ను ప్రకటించిన సీగ్రామ్ రాయల్ స్టాగ్

**విజయవాడ మేజర్ న్యూస్ :** లివింగ్ ఇట్ లార్జ్ స్ఫూర్తిని పురస్కరించుకుని, రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్ రెండవ ఎడిషన్ ది ఒరిజినల్ సౌండ్ ఆఫ్ జనరేషన్ లార్జ్‌ను సీగ్రామ్ అందజేస్తుంది. ఈ సంగీత ఉత్సవంలో బాలీవుడ్ లోని అత్యంత ఇష్టపడే మెలోడీలు హిప్ హాప్ పల్సటింగ్ బీట్‌లను కలుస్తాయి. ఈ నెల 7న ముంబైలో జరిగిన ప్రత్యేక ప్రివ్యూలో, బ్రాండ్ రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్ రెండవ ఎడిషన్‌లో స్టోర్‌లో ఉన్న వాటిని ఆవిష్కరించింది. చాలా సంవత్సరాలుగా, బ్రాండ్‌కు సంగీతం కీలకమైన వినియోగదారు అనుసంధానకర్తగా ఉంది. రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్ ఈ తరానికి సంక్రమించిన సంగీతాన్ని, బాలీవుడ్ స్కోర్‌లను మిళితం చేసి, వారితో మాట్లాడే శైలి, హిప్ హాప్‌తో వారి ఊహలకు రెక్కలు వచ్చేలా చేయాలని భావిస్తోంది.

## టాటా ఏఐఏ సీఈవో అండ్ ఎండీగా వెంకటాచలం



**గుంటూరు ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ :** టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ కొత్త చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్‌గా వెంకటాచలం హెచ్ నియమితులయ్యారు. ప్రస్తుత చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ తహిల్యాని, టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందారు. అందరూ అభిమానం గా వెంకీ అని పిలిచే వెంకటాచలంకి లైఫ్ ఇన్సూరెన్స్, అసెట్ మేనేజ్‌మెంట్, కస్టోడియల్ సర్వీసెస్‌లో 27 సంవత్సరాల అనుభవం ఉంది. అతను సేల్స్, డిస్ట్రిబ్యూషన్, స్ట్రాటజీ, బిజినెస్ అండ్ ప్రాసెస్ డెవలప్‌మెంట్, కీ అకౌంట్ మేనేజ్‌మెంట్‌లో నైపుణ్యం కలిగి ఉన్నారు. ఆయన 2016లో టాటా ఏఐఏలో చేరారు. ఆయన ఈ బాధ్యతలు చేపట్టక మునుపు ప్రెసిడెంట్, చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్‌గా ఉన్నారు. మార్కెటింగ్, స్ట్రాటజీ, అనలిటిక్స్, డైరెక్ట్ డిజిటల్ బిజినెస్ వంటి రంగాలలో వెంకీ అనేక కార్యక్రమాలకు నాయకత్వం వహించారు.

## పోటీ పరీక్షలపై అవగాహన సదస్సు

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఉద్యోగ నోటిఫికేషన్లు ఒక్కొక్కటిగా వెలువడుతున్న వేళ.. రాష్ట్రంలోని కోచింగ్ సెంటర్లు,స్టడీ సెంటర్లలో ఇప్పటికే సందడి మొదలైంది. ఎలాగైనా ఉద్యోగం సాధించాలన్న ఆకాంక్షతో అభ్యర్థులు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. ఈ నేపథ్యంలో విజయవాడలోని డా.బి.ఆర్. అంబేడ్కర్ స్టడీ సెంటర్‌లో జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 10 వ తేదీన అనగా శనివారం ఉదయం 11 గంటలకు గ్రూపు-1, గ్రూప్-2, ఇతర పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి విక్టర్ బాబు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సదస్సులో కాంపిటీటివ్ పరీక్షలకు అనుభవం ఉన్నతధికారులు, అధ్యాపకులచే తర్ఫీదు ఇవ్వబడును అని ఆయన అన్నారు. కావున పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకావాలని కోరారు.

## ఇనాం భూముల సమస్యలపై ఎమ్మెల్సీ చర్చ



**నందిగామ, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్:** ఈనాం భూముల సమస్యలపై.. సర్వీస్ ఈనాం భూముల హక్కుదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై శాసనమండలిలో డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ చర్చలో మాట్లాడారు. రెవిన్యూ శాఖ మంత్రి స్పందించి.. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సర్వీస్ ఇనాం భూముల సమస్యను పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పై జరిగిన చర్చలో శాసనమండలిలో మాట్లాడుతూ పేదల సంక్షేమం, అభివృద్ధి పై ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించింది. గత ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో నిర్లక్ష్యం చేసింది. కొత్త ఆలోచనలు, వినూత్న విధానాలను అమలు చేయడం ద్వారా అతి తక్కువ వ్యవధిలో ప్రభుత్వం సంతృప్త స్థాయిలో ప్రజలందరూ జీవితాల్లో గణనీయమైన మార్పులు తేగలుగుతుంది. ద్రవ్య లోటు, రెవిన్యూ లోటును తగ్గించేందుకు కృషి చేస్తూ.. వైయస్ జగన్ ప్రభుత్వం అద్భుతమైన ప్రగతి ఫలితాలు అందిస్తుందన్నారు.

## నూతనంగా నిర్మించిన 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రము ప్రారంభించిన శాసనసభ్యులు పేర్ని నాని



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** గురువారం మచిలీపట్నం నగర పరిధిలోగల టిడ్కోగృహ సముదాయంలో నూతనంగా నిర్మించిన 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రం శాసనసభ్యులు పేర్ని నాని చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ గడిచిన 5 సంవత్సరంలలో 90 కోట్లు తో విద్యుత్ అభివృద్ధి పనులు జరిగాయన్నారు. పెదపట్నం ఇనుకుదురుపేట, కరగ్రహారం, గోసంగంలలో 33/11 కెవి విద్యుత్తు ఉపకేంద్రములు నిర్మించబడినవి అన్నారు. అలాగే నేషనల్ కాలేజీ వద్ద ఉన్న 132 కెవి ఉప కేంద్రంలో అదనపు 50 వీఎూ, భాస్కరపురం, ఈడేపల్లి ఉపకేంద్రాలలో అదనపు 8ఎంవీఏలు మెరుగైన నిరంతర విద్యుత్ సరఫరాకు ఏర్పాటు చేయడం జరిగినది, రుద్రావరం విద్యుత్ ఉపకేంద్రం త్వరలో ప్రారంభించబడును అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, విద్యుత్ అధికారులు, మచిలీపట్నం ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యం.భాస్కరరావు, కన్స్ట్రక్షన్ ఈఈ వసంత రావు, టౌన్ ఎడిఈ కె రామకృష్ణ, రూరల్ ఎడిఈ శ్రీనివాసులు,ఎఈ జానీ భాష అలాగే టిఆర్ఈ ఎడిఈ విజయ్ భాస్కర్, ప్రొటెక్షన్ ఎడిఈ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## మాసశివరాత్రి అన్నసంతర్పన



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మాస శివరాత్రిని పురస్కరించు కుని రాజశేఖర స్వామి వారి దేవస్థానం లో అన్నసంతర్పన నిర్వహించారు. రాజ రాజేశ్వరి సహిత రాజశేఖర స్వామి వారి దేవస్ధానంలో గురువారం మాసశివరాత్రిని పురస్కరించుకుని అన్నదాన కమిటీ ఆద్వర్యంలో అన్నసంతర్పన నిర్వహించారు. వేకువ జామునే ఆలయ అర్చకులు ఘంటశాల పవన్‌కుమార్ శర్మ స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించి విశేషంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని సామూహికంగా లింగాష్టకం పారాయణం చేశారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారి తీర్ధప్రసాదాలను స్వీకరించి అన్నసంతర్పన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ అన్నసంతర్పన కార్యక్రమంలో 2500 మంది భక్తులు అన్నప్రసాదా లను స్వీకరించగా ఆలయ అన్నదాన కమిటీ నిర్వాహకులు అన్నసంతర్పన ఏర్పాట్లను దిగ్విజయంగా పూర్తి చేశారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ సింహాద్రి రామనాధన్ బాబు ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు.

## స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో జాయింట్ డైరెక్టర్‌గా జి.వెంకటేశ్వరరావు బాధ్యతలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కృష్ణా జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్), స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో జాయింట్ డైరెక్టర్‌గా జి.వెంకటేశ్వరరావు బాధ్యతలు స్వీకరిం చారు. అనంతరం జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మిని జిల్లా పోలీస్ కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా ఎస్పీ అడిషనల్ ఎస్పికి శుభాకాంక్షలు తెలియజేశారు. 1989 బ్యాచ్ ఎస్ఐగా పోలీస్ శాఖలోకి ప్రవేశించి పదోన్నతులు పొంది వివిధ జిల్లాలలో విధులు నిర్వహించి, రాజమండ్రి అడిషనల్ ఎస్పీగా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీలో భాగంగా కృష్ణాజిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్, స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో జాయిన్ డైరెక్టర్ బాధ్యతలు స్వీకరించారు.

## సందీప్‌కు ఘన సత్కారం



**మొవ్వ మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అధికారుల బదిలీల్లో భాగంగా కూచిపూడి పోలీస్ స్టేషన్ ఎస్ఐగా పని చేసి కంకిపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బదిలీపై వెళుతున్న డి. సందీప్‌ను మొవ్వ మండల అంబేద్కర్ యూత్ నాయకులు గురువారం ఘనంగా సత్కరించారు. వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసి మండల ప్రజల మనసులను చూరగుని మంచి పోలీస్ అధికారిగా సందీప్ పేరు తెచ్చుకు న్నారని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ ఐ సందీప్ కు రాజ్యాంగ పీఠికను అంబేద్కర్ యూత్ నాయకులు బహూకరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ నాయకులు కే రాజేంద్ర, జి నవీన్ రాజేష్ సిహెచ్ సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి శత జయంతి మహోత్సవాలు





### మూడు రోజుల పాటు ఘనంగా పూజలు.

### కాపా వంశీయుల సేవలు అభినందనీయం

**విజయవాడ మేజర్ న్యూస్ :** వంద సంవత్సరములు పూర్తయినా సందర్భంగా మూడు రోజులపాటు శ్రీ అన్నపూర్ణా సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహొత్స వాలు ఘనంగా జరగనున్నాయి. ఈ నెల 9,10,11 వ తేదీలలో భద్రాచలం శివాలయంలో శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించ తలపెట్టడం జరిగిందని కాపా వంశీయులు అలయ ట్రస్ట్ నిర్వహకులు తెలిపారు. ఈ సందర్భంగా కాకతీయ – అపోలో విద్యాసంస్థల అధినేత కాపా రవీంద్రనాథ్, డైరెక్టర్ కాపా కార్తికేయ మాట్లాడుతూ తమ పూర్వికులు 100 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ దేవాలయం, మఠం వలన మేమం ఎంతో మంది భక్తులకు భోజన సౌకర్యం, వసతి సౌకర్యం కల్పిస్తున్నామని తెలియజేశారు. తదనంతరం రామాలయంలో భద్రాద్రి సీతారాముల వారిని దర్శించుమని ప్రత్యేక పూజలను నిర్వహించటం జరిగిందన్నారు. శత జయంతి సందర్భంగా ప్రచురించిన ప్రత్యేక పుస్తకాన్ని మీడియా ప్రతినిధులతో కలిసి ట్రస్ట్ సభ్యులు ఘనంగా అవిష్కరించారు.

భక్తులెల్లరూ మూడు రోజులు జరిగే ఈ పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారికి కృపను పాత్రులు కాగలరని కాపా వంశీయులు కోరారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాపా వంశీయుల సేవలు అభినందనీయమన్నారు అనంతరం, ట్రస్ట్ చైర్మన్ కాపా రామసీతమ్మ,కాపా కృష్ణప్రసాద్,కాపా రవీంద్రనాథ్,కాపా భాను ప్రసాద్ స్వామి వారి సేవ చేయడం అనందంగా ఉందన్నారు.

### జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు క్షేత్రస్థాయిలో..

# భూములు పరిశీలించి నివేదికివ్వండి



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులకు స్థలాల కేటాయింపునకు అనువైన భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు.. రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులను ఆదేశించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపునకు సంబంధించి భూ సేకరణకు అవసరమైన చర్యలు తీసుకునేందుకు గురువారం జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు నగరంలోని ఆయన క్యాంపు కార్యాలయం నుంచి రెవెన్యూ, సమాచార శాఖ అధికారులతో గురువారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పాత్రికేయులకు మూడు సెంట్ల ఇంటి స్థలం మంజూరుకు ఉత్తర్వులు జారీచేయడం జరిగిందన్నారు. పాత్రికేయులు ఆన్‌లైన్ ద్వారా ఇప్పటికే దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని.. ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించి 1,277 మంది పాత్రికేయుల నుంచి సమాచార, పౌర సంబంధాల అధికారులు దరఖాస్తులు స్వీకరించి వాటిని పరిశీలించిన అనంతరం భూమిని కేటాయించేందుకు రెవెన్యూ శాఖకు జాబితాను సమర్పించడం జరిగిందన్నారు. ఇళ్ల స్థలాలకు సంబంధించి ఏర్పాటైన కమిటీ సభ్యులు, రెవెన్యూ, సమాచార శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి.. భూ సేకరణకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించామన్నారు. మండలాల వారీగా రెండో దశ పరిశీలన పూర్తిచేసి, తిరిగి జాబితాను సమర్పించాలని తహసీల్దార్లను, ఆర్‌డీవోలను ఆదేశించడం జరిగిందన్నారు. విజయవాడ నగర సమీపంలో రూరల్ మండలంలోని కొత్తూరు–తాడేపల్లితో పాటు ఇబ్రహీంపట్నం, కంచికచర్ల మండలాల పరిధిలో జర్నలిస్టులకు స్థలాలు కేటాయించేందుకు అనువైన భూములను గుర్తించేందుకు సంబంధిత అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పర్యటించి, నివేదికలను సమర్పించాలన్నారు. టెలికాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, డీఆర్‌వో వి.శ్రీనివాస రావు, ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్, డీఐపీఆర్‌వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్‌వో ఎస్‌వీ మోహన్‌రావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి, పీఆర్‌వో వీవీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయ మిత్రుడిని పరామర్శించిన ఏపీయూడబ్ల్యూజే

### ఎమ్మెల్యే వసంతకు ధన్యవాదాలు తెలిపిన యూనియన్ సభ్యులు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** రెండు రోజుల క్రితం ప్రమాదంలో గాయపడి కోలుకుంటున్న ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సభ్యులు, ప్రెస్ క్లబ్ ఆఫ్ మైలవరం సభ్యులు, సేన దినపత్రిక విలేఖరి బొమ్మదేవర బాల బాబు(బాలు) ని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు, ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ యు.వెంకట్రావు పరామర్శించారు. మైలవరంలోని బాలు ఇంటికి వెళ్ళి పరామర్శించిన వెంకట్రావు పాత్రికేయులు బాలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అధైర్య పడవలసిన అవసరం లేదని, అన్ని విధాల యూనియన్ తరపున అండగా ఉంటామని ధైర్యం తెలిపారు. ఈ సంధర్భంగా మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌తో ఫోన్ ద్వారా వెంకట్రావు సంభాషించారు. పాత్రికేయుల కష్టాలను గుర్తెరిగి వారికి అండగా ఉంటున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కి ధన్యవాదాలు తెలిపారు. నాలుగో స్థంబంగా ఉంటూ సామాజిక బాధ్యతతో పనిచేస్తున్న పాత్రికేయుల ఇబ్బందులు తనకి తెలుసని, ఎల్లవేళలా తన సహాయ సహకారాలుంటాయని తెలిపారు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్. బాలుని కూడా ఫోన్ ద్వారా పరామర్శించిన ఎమ్మెల్యే అధైర్య పడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు తో పాటు ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు చండీనాగ ప్రసాద్, కార్యవర్గ సభ్యులు పజ్జూరు నాగ రాజు, యూనియన్ సభ్యులు కే.ఎన్.వీ.డీ ప్రసాద్, సీనియర్ పాత్రికేయులు బేతపూడి నర్సయ్య, మీడియా మిత్రులు నరేష్ తదితరులు ఉన్నారు.

# కార్యకర్తలు మనో ధైర్యాన్ని కలిగి ఉండాలి : నారా భువనేశ్వరి



తుళ్లూరు మేజర్ న్యూస్ : తుళ్లూరు మండలంలోని నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి తాడికొండ నియోజకవర్గంలో పర్యటించారు గురువారం నాడు మండల కేంద్రం తుళ్లూరులోని టిట్కో గహాలలో నివసిస్తున్న మొరం సాంబశివరావు కుటుంబాన్ని కలిశారునిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా పర్యటించిన నారా.భువనేశ్వరి తుళ్లూరు మండలలో ప్రకటించారుచంద్రబాబు రాయుడు అరెస్ట్ సమయంలో తుళ్ళూరు టిడ్ కో గృహ సముదాయంలో నివాసం ఉంటున్న మోరం. సాంబశివరావు టీవీ చూస్తూ గుండెపోటుతో మృతి చెందారు మోరం సాంబశివరావు కుటుం బాన్ని భువనేశ్వరి పరామర్శించారు కార్య కర్తలు ఆత్మస్థైర్యంతో ఉండాలి అన్నారు మనో నిబ్బరంతో ఉండాలని సూచించారు అదేవిధంగా రాయపూడి గ్రామంలో గోరగంటి మల్లేశ్వరరావు కుటుంబాన్ని ఓదార్చా రు. సాంబశివరావు ...భార్య పద్మకు అదేవి ధంగా మల్లేశ్వరరావు భార్యకు మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో భువనేశ్వరి అందజేశారు కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు ప్రతినిత్యం కార్యకర్తల మనోభావాలను వారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని వారికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. అమరావతి రైతుల సాదర స్వాగతం.... రాజధాని అమరావతి రైతులు నారా భువనేశ్వకి కి స్వాగతం పలికారు జై అమరావతి అంటు నినాదాలు చేశారు ఆమె అమరావతి రైతులతో కరచాలనం కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రతి ఒక్క మహిళ భువనేశ్వరితో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు భువనేశ్వరి కూడా అమరావతి రైతులను ఎంతో ఆప్యాయంగా పలకరించారు అమరావతి రైతులు జై అమరావతి అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో తాడికొండ నియోజకవర్గ ఇన్చార్జ్ గుంటూరు పార్లమెంటరీ అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ విజయవాడ టిడిపి సీనియర్ నేత గద్దె అనురాధ రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి దామినేని శ్రీనివాసరావు అమరావతి జేఏసీ నేతలు పువ్వాడ సుధాకర్ కాటా అప్పారావు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు కార్యకర్తలు అమరావతి రైతు మహిళలు జేఏసీ నేతలు పాల్గొన్నారు

# మాల, మాదిగలకు సామాజిక న్యాయం ప్రకారం సమానంగా సీట్లు కేటాయించాలి



మంగళగిరి, మేజర్ న్యూస్: వచ్చే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు మాలలకు,మాదిగలకు సమానంగా సీట్లు కేటాయించాలని చూడాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ డిమాండ్ చేశారు. మంగళగిరి ప్రెస్ క్లబ్ అవరణలో గురువారం విలేకరు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పేరుపోగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా మాదిగలు చేస్తున్న సామాజిక న్యాయ పోరాటానికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం స్పందించకుంటే జరగబోయే ఎన్నికలలో మాదిగల సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. ఫిబ్రవరి 19 వ తేదీన విజయవాడ కందుకూరి కళ్యాణ మండపంలో జరిగే రాష్ట్ర స్థాయి విస్తృత కార్యవర్గ సమావేశానికి ఉమ్మడి 13 జిల్లాల నుండి మాదిగ, మాదిగ ఉపకులాల పెద్ద ఎత్తున కదలి వస్తారని పేరుపోగు వెంకటేశ్వరరావు అన్నారు. రానున్న ఎన్నికలలో ఏపీ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వ్ అయిన 29 అసెంబ్లీ సీట్లు, 4 పార్లమెంటు సీట్లలో మాదిగలకు సగం సీట్లు అన్ని రాజకీయ పార్టీలు కేటాయించి సమన్యాయం చేయాలని వెంకటేశ్వరరావు మాదిగ డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో 21 అసెంబ్లీ,3 పార్లమెంట్ సీట్లను మాలలకు వైయస్ జగన్ కేటాయించి కేవలం మాదిగలకు 8 అసెంబ్లీ సీట్లు,1 ఒక పార్లమెంట్ స్థానాన్ని మాత్రమే ఇచ్చి మాదిగలపై వివక్షత ను చూపించారని ఆయన విమర్శించారు. సామాజిక న్యాయం గురించి మాట్లాడుతున్న వైయస్ జగన్ తన సొంత జిల్లా అయినా కడప జిల్లాలో రెండు ఎస్సీ రిజర్వుడు సీట్లలో మాదిగలకు బద్వేలు,మాలలకు రైల్వేకోడూరు స్థానాలను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. వైసీపీ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే మాదిగ కార్పరేషన్ లిడ్ క్యాప్ సంస్థకు ఎన్ని కోట్లు నిధులు కేటాయిస్తారు వారి ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని కోరారు. రాష్ట్రంలో మాలలు మాదిగలు సమానంగా ఉన్నారని కొందరు మాదిగలు తక్కువగా ఉన్నారని నిరాదరణ ఆరోపణలు చేస్తున్నారని జనాభా లెక్కలు సేకరించి తగిన గుణపాఠం చెబుతామన్నారు.ఎస్సీ వర్గీకరణ అంశంపై ప్రస్తుతం సుప్రీంకోర్టు ధర్మాసనంలో వాదోపవాదాలు జరుగుతున్నాయని. ఇప్పటికే తెలంగాణ,పంజాబ్, హర్యానా,కర్ణాటక, తమిళనాడు,వంటి రాష్ట్ర ప్రభుత్వాలు అడ్వకేట్ జనరల్ లను నియమించి సుప్రీంకోర్టులో న్యాయ పోరాటానికి సిద్ధమయ్యారు. కానీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి వైఎస్ జగన్, అడ్వకేట్ జనరల్ ను సుప్రీంకోర్టుకు పంపించకపోవడం చాలా దారుణం అన్నారు మాదిగల పట్ల వివక్షత చూపించటం వలన చట్టసభల్లో మాదిగలు వెళ్ళ లేకపోతున్నారన్నారు. ఈ డిమాండ్ల సాధనకై ఈ నెల 19వ తేదీ విజయవాడ కందుకూరి కళ్యాణ మండపంలో మాదిగ, ఉపకులాల రాష్ట్ర కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశం జరుగుతుందని ఉమ్మడి 13 జిల్లాల నుండి అన్ని రాజకీయ పార్టీల నుండి పెద్ద ఎత్తున మాదిగలు కదిలి వస్తారని పేరుపోగు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో పులిపాక ప్రవీణ్ జాన్, ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మల్లేశ్వర స్వామి ఆలయ నూతన ఉప కమిషనర్ గా డి. శ్రీరామ వరప్రసాదరావు



పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థాన నూతన ఉపకమీషనరు , కార్యనిర్వహణాధికారిగా డి. శ్రీరామ వరప్రసాదరావు గురువారము ఉదయం ఆలయ సహాయ కమిషనర్గా పనిచేస్తున్న ఎన్ శ్రీనివాసరెడ్డి నుండి పరిపాలనాపరమైన బాధ్యతలు స్వీకరించారు. యన్.టి.ఆర్, జిల్లా, గంపలగూడెం మండలము నెమలి గ్రామములో వేంచేసియున్న శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థాన సహాయకమీషనరుగా పనిచేయుచున్న డి. శ్రీరామ వరప్రసాదరావు ఉపకమీషనరుగా పదోన్నతి పొంది శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థాన ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారిగా నియమితులయ్యారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము గుంటూరు జిల్లాలో వివిధ ఆలయము హెూదా పెంపుదలలో భాగముగా శ్రీ మల్లేశ్వం స్వామి వారి దేవస్థానము సహాయకమీషనరు హెూదా నుండి ఉపకమీషనరు హెూదాకు అప్ గ్రేడ్ కావడంతో డి. శ్రీరామ వరప్రసాదరావు ఉపకమీషనరు స్థాయి హెూదా అధికారిగా బాధ్యతలు స్వీకరించారు నూతన కార్యనిర్వహణాధికారికి ఆలయ స్థానాచార్యులు, ప్రధాన అర్చకులు, అర్చకస్వాములు, వేదపండితులు వేద ఆశీర్వచనము చేసినారు. ఆలయ పాలకమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు ఉప కమిషనర్ను కలిసి అభినందనలు తెలియజేశారు అభినందనలు తెలిపిన వారిలో పాలకమండలి సభ్యులు గంగవరపు నాగమల్లేశ్వరరావు గుమళ్ళ వెంకటరావు తదితరులు ఉన్నారు. భక్తుల సౌకర్యార్థము ఆలయ అభివృద్ధికి పాలకమండలి ఛైర్మన్ మరియు సభ్యులతో కలిసి మరింత సౌకర్యవంతమైన వసతులు ఏర్పాట్లు చేయుటకు తగు చర్యలు తీసుకొనగలనని ఆలయ ఉపకమీషనరు, కార్యనిర్వహణాధికారి డి. శ్రీరామ వరప్రసాదరావు తెలిపారు.

# భువనేశ్వరిని కలిసిన తెలుగు యువతనేతలు

గుంటూరు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా గుంటూరు జిల్లా పరిధిలో మంగళగిరి ,ప్రత్తిపాడు,తాడికొండ నియోజకవర్గాల్లో గురువారం పర్యటించారు చంద్రబాబు నాయుడు ని చెయ్యని అధరాలు లేని స్కిల్ డెవలప్మెంట్ స్కీమును స్కాముగా చిత్రీకరించి అక్రమంగా జైలు చేసిన సమయంలో మానసిక వేదనతో చనిపోయిన వారి కుటుంబాలను వ్యక్తిగతంగా కలిసి భరోసానిస్తూ ఆర్థికసాయం చేస్తున్న సందర్భముగా మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇస్తున్న గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ పలువురు తెలుగుయువత సభ్యులు. పాల్గొన్నారు.



# వ్యాపార నిర్వహణకు లైసెన్సులు తప్పనిసరి




తుళ్లూరు మెజర్ న్యూస్ : రాజధాని తుళ్లూరు ప్రాంతంలోని వ్యాపార నిర్వహణకు లైసెన్సులు తప్పనిసరిగా తీసుకోవాలని కార్మిక శాఖ అధికారి ఎల్ వి ఎల్ సుకన్య తెలిపారు గురువారం ఆమె మాట్లాడుతూ తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా లోని అన్ని వ్యాపార సంస్తల యజమానులు తమ నిర్వహణకు తప్పనిసరిగా లైసెన్సు పొందాలని అమరావతి కార్మిక శాఖ అధికారి సుకన్య తెలిపారు తెలిపారు. పట్టణములోని శాఖ కార్యాలయం లో వ్యాపారులతో సమావేశం నిర్వహించారు.రాష్ట వ్యాపార సంస్థల చట్టం ప్రకారం ప్రతిఒక్కరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ కలిగిఉండాలన్నారు.దుకాణాలతో పాటు సంస్థలు ఈ నెల 29 ఫిబ్రవరి 2024 లోపు లైసెన్సు నమోదు చేసుకోవాలని సూచించారు.హెూటళ్ళు,టీ స్టాల్స్ ,మెకానిక్ షాపులు ,మెడికల్ షాపులు ,కిరణా దుకాణాలు, ఫాన్సీ తదితర వ్యాపార దుకాణాల నిర్వాహకులు తప్పకుండా లైసెన్సు కాలం పూర్తి అయిన వారు రెన్యువల్ చేసుకోరారు.రిజిస్ట్రేషన్ లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తే శాఖాపరమైన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు .వ్యాపార సంఘాలు వ్యాపారులతో రిజిస్ట్రేషన్లు చేయించుకోవాలని కోరారు.

# ఆగిన ప్రతి గుండె గెలవాలి దళిత జేఏసీ నేత పులి చిన్న



తుళ్లూరు మేజర్ న్యూస్ : నారా చంద్రబాబు నాయుడును వైకాపా ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసిన నేపథ్యంలో ఆగిన ప్రతి గుండె గెలవాలని దళిత జేఏసీ నేత పులిచిన్న పేర్కొన్నారు గురువారం తాడికొండ నియోజకవర్గంలో నిజం గెలవాలి అనే కార్యక్రమంలో భాగంగా నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి మడికొండ నియోజకవర్గంలో పర్యటించారు దానిలో భాగంగా నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులను తట్టుకోలేక మరణించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించడమే కాకుండా వారికి ఆర్థిక సహాయాన్ని భువనేశ్వరి అందజేశారునారా చంద్రబాబు బినాయడు అక్రమ అరెస్ట్ ను తట్టుకోలేక గుండె ఆగిన కుటుంబాలకు భరోసా ఇవ్వడానికి నిజంబిగెలవాలి యాత్ర ద్వార భువనేశ్వరి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ఓదార్పునిచ్చారు నారాబిభ ువనేశ్వరి జేఏసీ నేత తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పులిచిన్న భువనేశ్వరిని మర్యాదపూర్వకంగా కలసి నారా లోకేష్ జన్మది సందర్భంగా కృష్ణా నదిలో ఏర్పాటుచేసిన 100 అడుగుల కటౌట్ చిత్రాన్ని ఫోటో ఫ్రేమ్ రూపంలో ఆమెకు అందజేశారు.

# రేపు పొన్నూరు నియోజకవర్గం జయహెూ బి సి బహిరంగ సభ

పెదకాకాని మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో 10.2.2024 శనివారం సాయంత్రం 5.00 గంటలకు పెదకాకాని మండలం పెదకాకాని గ్రామం మెయిన్ సెంటర్ వద్ద వున్న సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహం దగ్గర నిర్వహించబడునని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ తెలిపారు ఈ సభకు నియోజకవర్గంలోని బి సి తెలుగుదేశం, జనసేన పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామం నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు వేలాదిగా ఈ బహిరంగ సభ లో పాల్గొన్నవలిసిందిగా ఆయన కోరారు

## ఆశా వర్కర్ల జీవితాలతో జగన్ రెడ్డి చెలగాటం



మంగళగిరి, మేజర్ న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా విజయవాడ ధర్నాకు రానివ్వకుండా ఆశావర్కర్లను నిర్బంధించి అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యని మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్తున్న ఆశా కార్యకర్తలను గురువారం ఎన్నారై జంక్షన్ వద్ద పోలీసులు అరెస్టు చేసి బలవంతంగా మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి నిర్బంధించారు. విషయం తెలుసుకున్న మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళలు అక్కడకు చేరుకుని వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు మహిళలు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించుకునేందుకు విజయవాడ వెళ్తున్న ఆశా కార్యకర్తలను అరెస్టు చేయటం దారుణమన్నారు. ఆశావర్కర్లు మహిళలు అని కూడా చూడకుండా ప్రభుత్వం నిర్ధాక్షిణ్యంగా వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. జగన్ ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలు అమలు చేయకుండా మాట తప్పి మడమ తిప్పారని విమర్శించారు. ఐదేళ్లుగా రాష్ట్రంలో 42,168 మంది ఆశావర్కర్లకు ఉద్యోగ భద్రత లేదన్నారు. యాప్‌లు అప్‌లోడ్ చేయాలని జగనన్న సురక్ష పథకం కోసం రేయింబవళ్లు పనిచేయాలని ఆశావర్కర్లను వేధిస్తున్నారని మండిపడ్డారు. ఈ ఐదేళ్లలో 299 మంది ఆశా వర్కర్లను జగన్ రెడ్డి పొట్టన బెట్టుకున్నారని అన్నారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించకపోతే జగన్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి, మంచికలపూడి వైష్ణవి, ఊట్ల దుర్గా మల్లేశ్వరి, గడ్డిపాటి అపర్ణ, అప్పల శాంతి, దామర్ల పద్మజ, యలమంచిలి పద్మజ, మోతుకూరి సుజాత, గడ్డిపాటి తులసీ పాల్గొన్నారు.

## రేగుల గడ్డలో టీడీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన నారా భువనేశ్వరి



ఫిరంగిపురం మేజర్ న్యూస్ : ఫిరంగిపురం మండలం కండ్రిక రేగులగడ్డ గ్రామంలో గురువారం నారా భువనేశ్వరి పర్యటించారు .చంద్రబాబు అరెస్ట్ సమయంలో మరణించిన టీడీపీ కార్యకర్త నల్లజర్ల చెన్నకేశవరావు కుటుం బాన్ని నారా భువనేశ్వరి పరామర్శించారు. చెన్నకేశవులు చిత్రపటానికి భువనే శ్వరి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యుల యోగక్షేమా లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చెన్నకేశవరావు కుటుంబానికి 3 లక్షల చెక్కును నారా భువనేశ్వరి అందచేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అనురాధ, మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, టిడిపి పార్టీ మండల అధ్యక్షులు చిన్న నరసింహారావు, సర్పంచ్ అప్పయ్య, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## నులిపురుగల నివారణ దినోత్సవ పోస్టర్ల ఆవిష్కరణ



మంగళగిరి, మేజర్ న్యూస్: మంగళగిరి మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా గురువారం అధికారులు గోడ పత్రికలు ఆవిష్కరించారు. స్థానిక వీవర్స్ కాలనీ నగరపాలక సంస్థ హైస్కూల్లో ఈనెల తొమ్మిదవ తేదీన జాతీయ నులిపురగుల నిర్మూలన కార్యక్రమం, ఆల్బెండజోల్ ట్యాబ్లెట్ల పంపిణీ ప్రారంభిస్తామని అధికారులు అన్నారు. అనంతరం పాఠశాలల హెచ్ఎంలకు ఆల్బెండజల్ మాత్రలు అందజేశారు. ఎంపీడీవో సి రాఘవేంద్రనాథ్, మంగళగిరి తాడేపల్లి నగరపాలకసంస్థ కమీషనర్ నిర్మల్ కుమార్, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎన్ బాబు, రూరల్, అర్బన్ పరిధిలోని హెల్త్ సెంటర్స్ మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# అడుగడుగునా అశా వర్కర్ల నిర్బంధం

మంగళగిరి, మేజర్ న్యూస్: ఆశా వర్కర్లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో చలో విజయవాడ కార్యక్రమానికి గురువారం పిలుపునిచ్చారు. ఛల్లో విజయవాడ లో పిలుపు నేపథ్యంలో మంగళగిరి, తాడేపల్లి లో అడుగడుగునా ఆశా వర్కర్లు అరెస్టులు కొనసాగాయి. పోలీసులు అనుమతులు లేవంటూ కాజ టోల్ గేటు వద్ద, బైపాస్ రోడ్డులోనూ సుమారు 8మంది అశావర్కర్లును ఆదుపులోకి తీసుకుని, మంగళగిరి పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్లకు తరలించారు. మరో వంద మంది అశా వర్కర్లను అదుపులోకి తీసుకుని మంగళగిరి పట్టణంలోని చిలపల్లి నాగేశ్వరరావు కళ్యాణ మండపంలో నిర్బంధించారు. మంగళగిరి పట్టణ స్టేషన్ లో మంగళగిరి సీఐటీయూ నాయకులు జెవి రాఘవులు, ఎస్ ఎస్ చెంగయ్య, ఎం రవిలను అరెస్ట్ చేశారు. తాడేపల్లి వడ్డేశ్వరంలోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో 100 మందికి పైగా ఆశా వర్కర్లను పోలీసులు నిర్బందించారు. వడ్డేశ్వరం వద్ద జాతీయ రహదారిపై ఆశా వర్కర్ల ర్యాలీ నిర్వహించగా పోలీసులు అడ్డుకున్నారు. అశా వర్కర్లు జాతీయ రహదారిపై బైఠాయించారు. శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన ఆశా కార్యకర్త లక్ష్మీ తోపులాటలో స్పృహతప్పి పడిపోయింది.

**ఎన్నారై హాస్పిటల్ ఎదురుగా రోడ్డుపై బైఠాయించిన**



**ఆశా వర్కర్లు.**

ఎన్నారై ఆసుపత్రి ఎదుట రోడ్డుపై అశావర్కర్లు బైఠాయించి నిరసన తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఆందోళన నిర్వహించారు. పోలీసులు అశా వర్కర్లుకు కనీసం మంచినీరు అందే అవకాశం లేకుండా కఠినంగా వ్యవహరించారు. తొపులాటలు, నిరసన నినాదాల నడుమ భారీ పోలీసు బలగాల నడుమ పెద్ద ఎత్తున నిరసన చేపట్టిన అశా వర్కర్లను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లపై పోలీసులు దాడి చేసి అక్రమంగా అరెస్ట్ చేయడానికి దారుణంగా ఖండించారు. ఆశా వర్కర్ల న్యాయమైన కోరికలను ప్రభుత్వం పరిష్కరించుకోకపోగా పోలీస్ బలగాలతో ఉద్యమాలను అపాలని చూడడం దారుణమని అన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని వారు అడగడం న్యాయమేనని అన్నారు. వెట్టి చాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వం వారి సమ స్యల పరిష్కారానికి కృషి చేయడం లేదని విమర్శించారు. సమస్యలను పరిష్కరించకపోవ డంతో రోడ్లపైకి వచ్చి ఆందోళన చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఆశా వర్కర్లు ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కాగా అరెస్టు అయిన వారిలో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి, సిఐటియు గుంటూరు జిల్లా కార్యదర్శి వై నేతాజీ, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఏ వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు బి ముత్యాలరావు, ఎం భాగ్యరాజు, ఎం రవి, సిఐటియు రాష్ట్ర నాయకులు ఏవి నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకులు జెవి రాఘవులు, ఎస్ ఎస్ చేంగాయ్య, ఎం బాలాజీ, పల్నాడు జిల్లా ఆశా వర్కర్లు యూనియన్ కార్యదర్శి శివకుమారి తదితరులు ఉన్నారు. అరెస్ట్ అయిన వారిని పరామ ర్శించిన వారిలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్ ఉన్నారు.

# బుగ్గన బడ్జెట్ అంతా అంకెల గారడీనే : తమ్మిశెట్టి జానకీదేవి



మంగళగిరి, మేజర్ న్యూస్ : బుగ్గన బడ్జెట్ అంత అంకెలుగా గారడిగా ఉందని, అంచనాలు కొండంత ఖర్చులు పిసరంత అని రాష్ట్ర తెదేప అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి విమర్శించారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. పన్నుల బాదుడు తప్ప బడ్జెట్ లో కొత్త అంశాలు ఏమీ లేవన్నారు. రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే, ప్రజలకు మేలు చేసే ఒక్క అంశం కూడా జగన్ రెడ్డి ఇన్నేళ్లలో ప్రవేశపెట్టిన బడ్జెట్లలో లేదన్నారు. రూ. 13వేల కోట్ల రెవెన్యూలోటును రూ. 44వేల కోట్లకు, రూ. 35వేల కోట్ల ద్రవ్యలోటును రూ. 60 వేల కోట్లకు పెంచిన ఘనత బుగ్గనదే అని అన్నారు. జగన్ రెడ్డి అసమర్థతో ప్రస్తుతం ఏపీ అప్పులు రూ.11.58 లక్షల కోట్లకు చేరిందని మండిపడ్డారు. మద్యం బాండ్లు - రూ. 16,000 కోట్లు, కార్పొరేషన్ హామీలు - రూ. 1,10,603 కోట్లు, కార్పొరేషన్ తనఖాలు రూ.94,928 కోట్లు, డిస్కమ్ బకాయిలు - రూ. 27,284 కోట్లు, కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు - 95,400 కోట్లు అని అన్నారు. వైసీపీ హయాంలో ఏపీ అప్పులు రెట్టింపు అయ్యాయని ఆరోపించారు. వైసీపీ హయంలో తీసుకొచ్చిన ప్రతి స్కీము ఓ స్కామ్ గా మారిందన్నారు. ధరల పెంపు..పన్నుల భారం తప్ప రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమి లేదన్నారు. మద్యం మీద వచ్చే డబ్బుతో జగన్ ప్రభుత్వం నడుస్తోందని చెప్పారు. 35 లక్షల పొదుపు గ్రూపులకు బడ్జెట్ లో మొండిచేయి చూపారని తెలిపారు. పేరుకే బీసీ సంక్షేమం%%సబ్ ప్లాన్ నిధులు రూ. 75 వేల కోట్లు దారి మళ్లించి బీసీలకు చెందిన 30 పథకాలు రద్దు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నేతలంతా రాష్ట్రాన్ని అప్పుల పేరుతో లూటీ చేశారని విమర్శించారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మంగళగిరి మేజర్ న్యూస్: యువత మత్తు పదార్థాలు వాడితే జీవితం అంధకారమవుతుందని జెఐహెచ్ పట్టణ ఉద్యమ కార్యదర్శి ఎండీ యూసుఫ్ పేర్కొన్నారు. మత్తు పదార్థాలను నిర్మూలించి ఉత్తమ సమాజాన్ని నిర్మూలించేందుకు జమాతె ఇస్లామి హింద్ ఈనెల 2వ తేది నుంచి 18వ తేదీ వరకూ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపట్టింది. అందులో భాగంగా గురువారం నగరంలోని జెఐహెచ్ కార్యాలయంలో ఉద్యమ పోస్టర్లను ఆవిష్కరించారు. విద్యార్థులు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నస్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జెఐహెచ్ పట్టణ ఉద్యమ కార్యదర్శి ఎండీ యూసుఫ్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.




యువత మత్తు మందు వాడడం వలన శరీరంలో తెలియని మార్పులు చోటు చేసుకోవడంతో పాటు భవిష్యత్తు అంధకారం అవుతుందన్నారు. యువ తరం భావి భారత భవిష్యత్తు అని, కావున ప్రభుత్వం మత్తు పదార్థాల వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎండీ అజీమ్ మాట్లాడుతూ యువత వెన్నుముక లాంటి వారు కావున పెడదారి పట్టకుండా తల్లిదం డ్రులు బాధ్యత వహించాలన్నారు. బాబా వలి మాట్లాడుతూ ప్రభుత్వం మత్తు పదార్థాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవా లన్నారు. ఇన్ ఛార్జి కరిముల్లా మాట్లాడుతూ యువత ఉన్నతమైన జీవితం కొరకు కలలు కంటూ దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెఐహెచ్ సభ్యులు సుభాన్, దౌలా, ఐవైఎం కమిటీ బాధ్యులు జాకిర్, అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## పెదవడ్లపూడి శ్రీ జ్ఞాన సాయిబాబా వారి 9వ వార్షికోత్సవం వేడుకలు



మంగళగిరి, మేజర్ న్యూస్ : పెదవడ్లపూడి లోని చైతన్య నగర్ శ్రీ జ్ఞాన సాయిబాబా వారి 9 వ వార్షికోత్సవం వేడుకలు అత్యంత వైభవముగా గురవారం నిర్వహించారు. సాయినాథునికి ప్రత్యేకంగా పూలతో అలంకరణ దేవాలయం ప్రాగణం లో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది. 6,000 వేల మందికి అన్న సంతర్పణ ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యుల నిర్వహించారు. పూజా కార్యక్రమం లో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ జవ్వాది కిరణ్ చంద్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యేళ్ళ శివరామయ్య,సీనియర్ నాయకులు మాదల రమేష్ బాబు, మాజీ సర్పంచ్ చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు,యేళ్ళ శంకరరావు, కాపారపు శ్రీను, భావన శ్రీనివాసరావు,మరియు (ఆలయ కమిటీ సభ్యులు), సైకం శివయ్య, ఏసుబాబు,నాగళ్ళ రామక్రిష్ణ, ఓడూరి నాగమణి, లక్ష్మీ,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.ఎం.ఆర్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి



గుంటూరు, మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా 25.11.1993కు ముందు విధులు నిర్వహిస్తున్న సుమారు 2931 మంది ఎ ఎన్ ఎమ్ ఆర్ లబ్ధిదారుల సర్వీస్ను క్రమబద్ధీకరణ చేయాలని ఏపీజీ ఈఏ గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా గురువారం కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు చాంద్ బాష పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా చాంద్ బాష మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖలలో ఉన్న ఫుల్ టైం ,పార్ట్ టైం, మరియు టైం స్కేల్ ఉద్యోగులను శాఖలవారీగా మున్సిపల్ పట్టణ అభి వృద్ధి శాఖ నందు 599 ,గ్రామీణ పంచాయతీ శాఖ నందు 493 ,జూనియర్ కళాశాల నందు 206, జల వనరుల శాఖ నందు 202 , గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ నందు 157 మంది, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ నందు 93 మంది, గృహ నిర్మాణ శాఖ 14 మంది, జిల్లా పరిషత్ హై స్కూల్స్ నందు 100 మంది, బిసి వెల్ఫేర్ నందు 76 మంది, పశు సంవర్ధక శాఖ నందు 73 మంది, వాణిజ్య పనుల శాఖ నందు 26 మంది, పట్టు పరిశ్రమల శాఖ నందు 55 మంది, ఈ విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి సుమారు 2586 మంది ఫుల్ టైం ఉద్యోగులు , 345 మంది పార్ట్ టైం ఉద్యోగులు మొత్తం 2931 మందిని క్రమబద్ధీకరించి వెంటనే రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ క్రమబద్ధీకరణ ప్రక్రియ ఉమ్మడి రాష్ట్రంలో భాగమైనప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో మొదటి ప్రాధాన్యతగా 25.11.1993 కు ముందు ఉద్యోగంలో చేరిన వారందరినీ రెగ్యులర్ చేసి , మిగిలిన కాంట్రాక్టు ఉద్యోగులందరినీ కూడా క్రమబద్ధీకరించారని తెలిపారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ లో కూడా ఎన్.ఎం.ఆర్ లను రెగ్యులర్ చేసి, కాంట్రాక్ట్ ఉద్యోగులను కూడా రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దీనివలన ప్రభుత్వానికి ఎటువంటి భారం ఉండదని వీరందరికీ మినిమం టైమ్ స్కేల్ ఇస్తున్నారు, అందరికీ హెచ్ఆర్ఏ తప్ప మిగతా ఎలవెన్స్ లన్నీ ఇస్తున్నారు కాబట్టి ప్రభుత్వానికి పెద్దగా భారం కాదని సుమారు వీరు 30 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్నారని ఈ ఎన్.ఎం.ఆర్ ఉద్యోగులందరినీ తక్షణమే రెగ్యులర్ చేసి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ కరీముల్లా షాఖాదరి, నగర శాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు, నగర శాఖ ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, నగర శాఖ కోశాధికారి భరత్ కుమార్, నగరశాఖ ఉపాధ్యక్షులు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా ఉమామహేశ్వర శాంతి కళ్యాణం



తాడికొండ, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన తాడికొండలోని శివాలయం వీధి నందు గల తాడికొండ భవానీపీఠం ఆధ్వర్యంలో తాడికొండ శివారు, బడేపురం కొండ దిగువన గల తాడికొండ భవాని పీఠం వారి భవాని క్షేత్రం నందు మాస శివరాత్రిని పురస్కరించుకుని గురువారం విశేష పూజా కార్యక్రమాలు జరిగాయి.విఘ్నేశ్వర పూజ, ఈశ్వరునకు పంచామృతాభిషేకం,గంగా భవాని సమేత ఉమామహేశ్వర స్వామి వారి శాంతి కళ్యాణం,విజయ భవాని అమ్మవారికి విశేష పుష్పార్చన,గణపతి,రుద్ర,దుర్గ మృత్యుంజయ హోమాలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో పీఠ వ్యవస్థాపకులు కొల్లిపర నాగ కోటేశ్వర శర్మ ధర్మపత్ని సుగుణ, భవానీపీఠ కార్యదర్శి శ్రీమతి శర్వాణి,వేద పండితులు బాలాజీ శర్మ,రమణారావు,పీఠ సభ్యులు సురేష్,వేంకటేశ్వర్లు, సుబ్బారావు, రాజేష్, శ్రీమతులు కాజ లక్ష్మి, సుజాత,లక్ష్మి,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.సాయంకాలం విజయ భవాని అమ్మవారి అష్ట మహా మంగళ హారతులు సమర్పించారు. మహా కాలభైరవార్చన జరిగింది. చివరగా అన్నప్రసాద వితరణ జరిగింది.

# 'యాత్ర-2' సినిమా కంటతడి పెట్టించింది - గంజి చిరంజీవి



మంగళగిరిటౌన్,మేజర్ న్యూస్: 'యాత్ర-2'సినిమా చూస్తుంటే కన్నీళ్లు వచ్చాయని,మూవీ లోని కొన్ని ఎమోషనల్ సీన్ లు గుండెని హత్తుకొనేల ఉన్నాయని మంగళగిరి వైఎస్సార్సీపీ నియోజకవర్గ ఇంచార్జ్ గంజి చిరంజీవి అన్నారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పాదయాత్ర ఆధారంగా రూపొందించిన 'యాత్ర'కు సీక్వెల్ గా వచ్చిన యాత్ర-2 గురువారం విడుదలైంది. మంగళగిరి పట్టణంలో ఊర్వశి థియేటర్ లో సినిమాను వీక్షించడానికి గంజి చిరంజీవి తమ నాయకులు, కార్యకర్తలతో థియేటర్ దగ్గర సందడి చేశారు.కార్యకర్తలు బాణా సంచా కాల్చారు.. సినిమా చూసిన అనంతరం గంజి చిరంజీవి మాట్లాడుతూ యాత్ర-2 వాస్తవ పరిస్థితులకు అద్దం పట్టిందని, సినిమాని చాలా అద్భుతంగా తీశారని పేర్కొన్నారు. యాత్ర-2 లో జగన్ మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని ధీకొట్టి పాదయాత్ర చేసిన కీలక ఘట్టాలను చూపించారన్నారు.జగన్ పడ్డ కష్టాలను కళ్లకు కట్టినట్టు చూపించారు. జగన్ ఇచ్చిన మాట గురించి కళ్లకు కట్టినట్టు చూపించారు. సినిమాలో పాత్రలు చూసి భావోద్వేగాలకి లోనైనని తెలిపారు. ఇది కేవలం ఒక పార్టీకి సంబంధించిన సినిమా కాదని..అందరూ చూడాలని వాస్తవాలను తెలుసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆకురాతి రాజేష్,వ్యాసం అజయ్,గుండా మధు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో చండీహోమం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ధార్మిక ప్రాంగణంలో భారతీధార్మిక విజ్ఞాన పరిషత్ ఆధ్వర్యంలో గురువారం మాసశివరాత్రి సందర్భంగా గణపతి, చండీహోమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బొల్లేపల్లి సత్యనారాయణ లలితాంబ దంపతులచే 9మంది వేదపండితుల నిర్వహణలో గణపతికి, శివలింగానికి, నవగ్రహాలకు విశేష అభిషేకాలు, అర్చనలు, లక్ష్మీగణపతి, చండీ, రుద్ర హోమాలు నిర్వహించి పూర్ణాహుతి చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు సిహెచ్. మస్తానయ్య, కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు క్లెయిమ్లను జాగ్రత్తగా పరిశీలించాలి



గుంటూరు, మేజర్ న్యూస్ : ఓటర్ల డ్రాఫ్ట్ రోల్ అనంతరం అందిన క్లెయిమ్స్ ని బూత్ లెవల్ అధికారులు(బిఎల్ఓ) అత్యంత జాగ్రత్తగా పరిశీలన చేసి రిపోర్ట్ ఇవ్వాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్, పశ్చిమ నియోజకవర్గ ఈఆర్ఓ కె.రాజ్యలక్ష్మీ స్పష్టం చేశారు. నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు గురువారం స్థానిక శ్రీవేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో తూర్పు నియోజకవర్గ బిఎల్ఓలు, సూపర్వైజరి అధికారులతో ఎన్నికల ఓటర్ల తుది జాబితాపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతం తుది జాబితా అనంతరం కూడా అనేక రకాల దరఖా స్తులు అందుతున్నాయని ప్రతి దరఖాస్తుని బిఎల్ఓ సునిశితంగా పరిశీలించి, రిమార్క్ తో రిపోర్ట్ చేయాలని, ప్రతి రిపోర్ట్ కి సూపర్వైజరి అధికారులు సంతకం చేసి తదుపరి అనుమతుల కోసం ఏఈఆర్ఓకి పంపాలని స్పష్టం చేశారు. ప్రధానంగా నూతన ఓట్ల చేర్పులు, ఓట్ల తొలగింపు దరఖాస్తులు సూపర్వైజరి అధికారులు, ఏఈఆర్ఓ లు నేరుగా పరిశీలించాలన్నారు. తూర్పు నియోజక వర్గంలో 250 పోలింగ్ కేంద్రాలకు గాను 250 మంది బిఎల్ఓలు, 19 మంది సూపర్వైజరి అధికారులు ఉన్నారన్నారు. బిఎల్ఓలు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులను కూడా పరిశీలించి అవసరమైన వాటికై ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వాలని, సూపర్వైజరి అధికారులు పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల పై భాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ఏఈఆర్ఓలు డి.వెంకటలక్ష్మీ, ప్రదీప్ కుమార్, సూపరిండెంట్లు సాంబశివరావు, పద్మ, డిప్యూటీ తహసిల్దార్లు బి.భాస్కర్, మల్లేశ్వరరావు, సూపర్వైజరి అధికారులు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

# భువనేశ్వరికి స్వాగతం పలికిన తెలుగు యువతనేతలు



గుంటూరు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా గుంటూరు జిల్లా పరిధిలో మంగళగిరి ,ప్రత్తిపాడు,తాడికొండ నియోజకవర్గాల్లో గురువారం పర్యటించారు చంద్రబాబు నాయుడు ని చెయ్యని అధరాలు లేని స్కిల్ డెవలప్మెంట్ స్కీమును స్కాముగా చిత్రీకరించి అక్రమంగా జైలు చేసిన సమయంలో మానసిక వేదనతో చనిపోయిన వారి కుటుంబాలను వ్యక్తిగతంగా కలిసి భరోసానిస్తూ ఆర్థికసాయం చేస్తున్న సందర్భముగా మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం ఇస్తున్న గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ పలువురు తెలుగుయువత సభ్యులు. పాల్గొన్నారు.

# తెదేపాకు కార్యకర్తలే ఆస్తి

వట్టిచెరుకూరు, మేజర్ న్యూస్ : 'తెదేపా అధినేత చంద్రబాబు అరెస్టు సమయంలో మనోవ్యథకు గురై మృతి చెందిన అభిమానులు, కార్యకర్తల కుటుంబాలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుంది. వారే తెదేపాకు పెద్ద ఆస్తి. మూడు నెలల్లో రాబోయేది మన ప్రభుత్వమే' అని నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు. 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు, రూరల్ మండలాల్లో బుధవారం ఆమె పర్యటించారు. వింజనంపాడులో మృతి చెందిన నార్నె విజయలక్ష్మి, అనంతవరప్పాడు ఎస్సీ కాలనీలో మృతి చెందిన జె.కోటేశ్వరరావు కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించి రూ. 3 లక్షల చొప్పున చెక్కులు అందజేశారు. బాధిత కుటుంబాల్లోని పిల్లలకు మంచి భవిష్యత్తు ఇచ్చేందుకు సమాలోచనలు చేస్తున్నామని వెల్లడించారు. ఆమె వెంట ఎమ్మెల్సీ అనురాధ, మాజీ మంత్రులు డాక్టర్ మాకినేని పెదరత్తయ్య, నన్నపనేని రాజకుమారి, తెదేపా గుంటూరు పార్లమెంట్ మహిళా విభాగం అధ్యక్షురాలు అన్నాబత్తుని జయలక్ష్మి, ప్రత్తిపాడు తెదేపా ఇన్ఛార్జి బి.రామాంజనేయులు, జనసేన ప్రత్తిపాడు ఇన్ఛార్జి కొర్రపాటి నాగేశ్వరరావు, జిల్లా తెలుగు యువత మాజీ అధ్యక్షుడు అబ్బూరుపల్లి మల్లి, తెదేపా మండల అధ్యక్షుడు మన్నవ పూర్ణచంద్రరావు, జనసేన మండల అధ్యక్షుడు పత్తి భావన్నారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గుంటూరు రూరల్ మండలం బుడంపాడులోని శివయ్యయాదవ్ కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించి ఆర్థికసాయం అందించారు. ఉప్పొంగిన అభిమానం.. ఆయా గ్రామాల్లో నారా భువనేశ్వరికి అభిమానులు ఘన స్వాగతం పలికారు. వింజనంపాడులో ఆమెను చూసేందుకు జనం భారీగా తరలివచ్చారు. ఈ క్రమంలో భువనేశ్వరి వాహనం నుంచి దిగి స్థానిక ఎన్టీఆర్, పరిటాల రవి, నార్నె నాగేశ్వరరావుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఎంపీ లాండ్స్ నిధుల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



పెదకాకాని మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెదకాకానిలో రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్యరామిరెడ్డి ఎంపీ లాండ్స్ నిధులతో నిర్మించిన వాకింగ్ ట్రాక్ పనులను జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి గురువారం తనిఖీ చేశారు పెదకాకానిలోని పాతూరు లో 70 లక్షల నిధులతోచెరువులో కట్టలు పటిష్టం చేసి చుట్టూత వాకింగ్ ట్రాక్ నిర్మించి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి చెరువును అభివృద్ధి చేసిన పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు కలెక్టర్ వెంట ఎమ్మార్వో రత్నం ఎండిఓ మల్లేశ్వరరావు స్థానిక అధికారులు ఉన్నారు

## హస్తినకు. వెళ్లిన సీఎం జగన్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఇంట్రో..... వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా ప్రవేశపెట్టిన భూముల రీ సర్వేలో ఇప్పుడున్న సర్వే నెంబర్ కు బదులు కొత్తగా ఎల్ సి ఎం నెంబర్లను కేటాయించాలని నిర్ణయించింది. దీనివల్ల రైతులకు ప్రయోజనం చేకూరుతుంది. ఇప్పటివరకు పలుచోట్ల జరుగుతున్న దొంగ రిజిస్ట్రేషన్లకు పడుతుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. ఇప్పటివరకు ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా రీ సర్వే పూర్తి అయిన గ్రామాల్లోని భూములకు కొత్త రికార్డు తయారుచేసి ఎల్ సి ఎం నెంబర్లు కేటాయిస్తోంది. ఇకనుంచి సర్వే నెంబర్లు స్థానంలో ఈ నెంబర్ల నుంచే రిజిస్ట్రేషన్ జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రతి రైతు భూమికి ఒక ఎల్ సి ఎం నెంబర్ తో పాటు ఐడి, యూనిక్ నెంబర్ ను కూడా కేటాయిస్తోందని తెలుస్తోంది. దీనివల్ల ప్రతి భూకమతం ఎవరి ఆధీనంలో ఉందో కూడా తెలుస్తుంది. ఇక దొంగ రిజిస్ట్రేషన్లు జరగవు.. భూమి కొలతల్లో కూడా పారదర్శకత ఉంటుంది. వైసిపిప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వేతో రాష్ట్రంలోని భూమి రికార్డుల స్వరూపం పూర్తిగా మారిపోనుంది. ప్రస్తుతం ఉన్న సర్వే నంబర్లు కనుమరుగై, వాటి స్థానంలో ల్యాండ్ పార్సిల్ మ్యాప్ (ఎల్పీఎ) నంబర్లు రానున్నాయి. ఇప్పటికే సర్వే పూర్తయిన కొన్ని గ్రామాల్లో ఎల్పీఎం నంబర్లతోనే కార్యకలాపాలు జరుగుతున్నాయి. భూముల రిజిస్ట్రేషన్లు కూడా కొత్త నంబర్లతోనే జరగనున్నాయని అధికారులు చెబుతున్నారు. బ్రిటిష్ కాలంలో భూములను సర్వే చేసి ఇచ్చిన నంబర్లే ఇప్పటికీ రికార్డుల్లో ఉన్నాయి. ప్రస్తుతం ఒక సర్వే నంబరులో 2 నుంచి 10 అంతకంటె ఎక్కువ మంది భూయజమానులు ఉన్నారు. దీంతో భూములు విడిపోయినప్పుడల్లా ఆ భూములను సబ్ డివిజన్ చేసి వేరే నెంబర్ కేటాయించాల్సి ఇది రెవెన్యూ అధికారులకు, రిజిస్టర్లకు ఇబ్బందికరంగా మారింది.ఒక సర్వే నంబరులో 30 ఎకరాల భూమి ఉంటే అందులో 15, - 20 మంది పేర్లు కూడా ఉన్నాయి. దీనివల్ల లెక్కలేనన్ని భూ సమస్యలు, వివాదాలు ఏర్పడ్డాయి. భూముల రీ సర్వే ద్వారా వైఎస్ జగన్ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపింది. ప్రతి భూ కమతానికి ఎల్పీఎం నంబరు, ప్రతి యజమానికి ఆధార్ తరహాలో ఒక ఐడీ నంబరు ఇస్తోంది. ఈ విధానం వల్ల ఉమ్మడి గుంటూరు జిల్లాలో దాదాపు 10 లక్షల సర్వే నంబర్లు, ఉమ్మడి జిల్లాలో దాదాపు 1100 రెవెన్యూ గ్రామాలు, వాటి పరిధిలో 2 లక్షల మంది పట్టాదారులు (భూ యజమానులు) ఉన్నారు. ఈ పట్టాదారులకు చెందిన సుమారు 18 లక్షల ఎకరాల భూమి 15 లక్షల సర్వే నంబర్లుగా రికార్డుల్లో విభజించి ఉంది. రీ సర్వేలో ఈ మొత్తం విస్తీర్ణాన్ని డ్రోన్, ఏరియల్ సర్వే, అవి చేయలేని చోట డీజీపీఎస్ సర్వే ద్వారా కొలుస్తున్నారు. కొలిచిన తర్వాత ప్రతి ల్యాండ్ పార్సిల్‌కు ఎల్పీఎం నంబరు, ఆధార్ మాదిరిగానే భూదార్ పేరుతో విశిష్ట గుర్తింపు సంఖ్య, జియో కోఆర్డినేట్స్‌ను ప్రభుత్వం కేటాయిస్తోంది. సర్వే అనంతరం ప్రతి రైతుకి ప్రభుత్వం ఇచ్చే భూ హక్కుపత్రంలో ఆ వివరాలు నమోదు చేస్తున్నారు.

# వైసీపీ ఊసే లేని ఆంధ్రప్రదేశే లక్ష్యం : నేరేళ్ళ సురేష్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ప్రజలిచ్చిన అధికారాన్ని అడుగడుగునా దుర్విని యోగం చేయటమే కాకుండా తన అసమర్ధ పాల నతో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి రాష్ట్రాన్ని అధోగతి పాలుచేశారని నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ మండిపడ్డారు. 12 వ డివిజన్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన జనంలోకి జనసేన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. చందన బ్రదర్స్ నుంచి ప్రారంభమై మెదర బజార్ మీదుగా పెద్దపులి సందు పెద్ద మసీదు వరకు ఈ కార్యక్ర మం జరిగింది. ఈ సందర్భంగా నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ వైసీపీ ఊసే లేని ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రతీఒక్కరూ కృషి చేయాలన్నారు. వైసీపీ అరాచకాలకు ముగింపు పలికే సమయం ఆసన్న మైందన్నారు. ప్రజలెవరూ అధైర్యపడవద్దని రాను న్న అరవై రోజుల అనంతరం రాష్ట్రానికి మంచి రోజులు రానున్నాయన్నారు. రాష్ట్రం ఒక నియంత చేతిలో చిక్కి అల్లాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అంభేడ్కర్ రాజ్యాంగం బదులు జగన్ రాజ్యాంగం రాజ్యమేలుతోందని ధ్వజమెత్తా రు. జగన్ పాలనలో వాక్ స్వాతంత్ర్యం , భావ ప్రకటనా స్వేచ్ఛని రాష్ట్ర ప్రజలు కోల్పోయార న్నారు. నాలుగేళ్ల పది నెలల కాలంగా సాగుతున్న వైసీపీ దాష్టీకాలను ప్రశ్నిస్తే ఎంతటివారినైనా నిర్బంధిస్తున్నారని, అరెస్ట్ లు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకి ఏదన్నా కష్టమొచ్చినా, ఎలాంటి ఆపద కలిగినా ప్రజాప్రతినిధులకు చెప్పు కుంటారన్నారు. అలాంటిది కంటికి రెప్పలా కాపాడాల్సిన నేతలే సమస్యగా మారితే ప్రజలు ఇంకెవ్వరికీ చెప్పుకోవాలన్నారు. వైసీపీ నేతలు పంచభూతాల ను దోచుకుంటున్నారని మండిప డ్డారు. వైసీపీ పాలనపై ప్రజలు విసిగిపోయి ఉన్నా రన్నారు. ఈ పాలన ఎప్పుడు విరగడవుతుందా అని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలతో మమేకం అవుతూ మేము న్నాం అన్న భరోసాను ప్రజలకు కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రజలిచ్చిన గొప్ప పాలనా అవకాశాన్ని దుర్వినియోగం చేసుకున్న వైసీపీ నేతలు చరిత్ర హీనులుగా మిగిలిపో నున్నారన్నారు. ప్రజల ఆశీస్సులతో టీడీపీ జనసేన ఆధ్వర్యంలో సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రావటం తథ్యమ న్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దాసరి లక్ష్మీ దుర్గ, యర్రంశెట్టి పద్మావతి, పాకనాటి రమాదేవి, జిల్లా ఉపాధ్యక్షులు బిట్రగుంట మల్లిక, ప్రధాన కార్యదర్శి ఉప్పు రత్తయ్య, అధికార ప్రతినిధి ఆళ్ళ హరి, రెల్లి యువ నేత సోమి ఉదయ్ కుమార్, నగర కమిటీ సభ్యులు సాగర్, కోటి, రవీంద్ర, నవీన్, బాషా, కిషోర్, కిట్టు, అశోక్, శ్రీను, మల్లీశ్వరి, ఆసియా, గుండాల శ్రీను, మాధవి, ఆశా, రాధిక, అరుణ, అలివేలు, హరి సుందరి, సాంబ్రాజ్యం, కోలా పద్మావతి, నగర కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

# హస్తినకు వెళ్లిన సీఎం జగన్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఢిల్లీ పర్యటన తో అధికార పార్టీ లో అలజడి మొదలైంది. ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన ముగియగానే జగన్ మోహన్ రెడ్డి హస్తిన బాట పట్టడం చర్చనీయాంశంగా మారింది. బీజేపీ ప్రతిపక్ష టీడీపీ తో జత కట్టనున్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పర్యటన చర్చనీయాంశంగా మారింది. మరోవైపు లోక్ సభ ఎన్నికల్లో టీడీపీ హవా వున్నట్లు గురువారం ఇండియా టుడే సర్వే లో తేలడంతో వైసీపీలో గుబులు పుట్టిస్తోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఢిల్లీకి చేరుకున్నారు. గురువారం సాయంత్రం 5 గంటలకు విజయవాడలోని గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు సీఎం జగన్. ఈ రాత్రి 1, జన్‌పథ్ నివాసంలో ముఖ్యమంత్రి జగన్ బస చేస్తారు. అపాయింట్‌మెంట్ షెడ్యూల్ ప్రకారం శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తో సీఎం జగన్ మోహన్ రెడ్డి సమావేశం కానున్నారు. ప్రధాని నరేంద్ర మోడీతో భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ముఖ్యమంత్రి జగన్ చర్చించే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల, పోలవరం నిధులు త్వరితగతిన విడుదలకు ఆదేశాలు, పోలవరం ప్రాజెక్టు పూర్తి నిర్మాణ వ్యయంకు సంబంధించిన ఆమోదం, కేంద్ర జలశక్తి శాఖ పరిశీలనలో ఉన్న అంశాలతో పాటు పెండింగ్ అంశాల పరిశీలన, 2014 జూన్ నుంచి 2017 జూన్ వరకూ తెలంగాణ రాష్ట్రానికి సరఫరాచేసిన విద్యుత్‌కు సంబంధించి బకాయిల క్లియరెన్స్ కేంద్ర వాటా నుంచి ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన పన్ను చెల్లింపులు, జాతీయ ఆహార భద్రతాచట్టం కింద ఆంధ్రప్రదేశ్‌కు మరింత ఎక్కువ కవరేజీ, ఏపీకన్నా ఆర్థికంగా ముందువరుసలో ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాలకు సమానంగా వాటా ఈ వాటా లభిస్తే రాష్ట్రంలో 56 లక్షల కుటుంబాలకు కేంద్రం రేషన్ దక్కే అవకాశం విభజన సమయంలో ఏపీకి ఇచ్చిన హామీలు, కొత్త జిల్లాల్లో ఏర్పాటవుతున్న మెడికల్ కాలేజీలకు కేంద్రం వాటాగా మరింత సాయం, ఏపీఎండీసీ కింద ఏర్పాటయ్యే ప్లాంట్లకు ముడి ఖనిజం ఇచ్చేలా కేంద్ర గనుల శాఖకు ఆదేశాలు, ఏపీ పౌరసరఫరాల శాఖకు దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న సబ్సిడీ బకాయిల క్లియరెన్స్ వంటి అంశాలపై చర్చించే అవకాశం ఉంది.

**టీడీపీ బలహీనంగా ఉన్నందునే పొత్తుల కోసం వెంపర్లాడుతున్నారు : ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి**

టీడీపీ అధినేత చంద్రబాబు కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను కలవడం తెలిసిందే. దీనిపై ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పందించారు. గతంలో బీజేపీ నేతలను తిట్టిన చంద్రబాబు పొత్తుల కోసం ఎక్కడికైనా వెళతాడని విమర్శించారు. ఏపీలో టీడీపీ బలహీనంగా ఉండడం వల్లే బీజేపీతో ఏదో ఒక రకంగా పొత్తు పెట్టుకోవాలని చూస్తున్నాడని వ్యాఖ్యానించారు. చంద్రబాబు, టీడీపీ బలహీనత ఏ స్థాయిలో ఉందో చెప్పడానికి ఈ పర్యటన ఒక నిదర్శనం అని పేర్కొన్నారు. టీడీపీ గతంలోనూ ఇలాగే పొత్తుల కోసం ప్రయత్నాలు చేసిందని, బలం ఉంటే ఒకరితో పొత్తుల కోసం వెంపర్లాడాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. చంద్రబాబు ఢిల్లీ పర్యటన వెంటిలేటర్ పై ఉన్న పార్టీని బలంగా చూపించడం కోసం తీవ్రనిరాశా నిస్పృహలతో చేస్తున్న ప్రయత్నంలా కనిపిస్తోందని సజ్జల పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల వివరాలు గడువులోగా ఎన్నికల సంఘానికి పంపాలి

గుంటూరు, మేజర్ న్యూస్ : రానున్న సార్వత్రిక ఎన్నికలలో విధులు నిర్వహించేందుకు అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగుల వివరాలను ఎన్నికల సంఘం నిర్దేశించిన పోర్టల్ లో నిర్ణీత గడువులోపు అప్లోడ్ చేయటానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని ఎస్.ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో పోలింగ్ పర్సనల్ మేనేజ్మెంట్ సిస్టమ్ పోర్టల్ లో ఉద్యోగుల వివరాల నమోదు పై అవగాహన కోసం జిల్లా అధికారులకు(డీడీవో) నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులు కేటాయింపు కోసం జిల్లాలోని అన్ని శాఖల ఉద్యోగుల వివరాలను పోలింగ్ పర్సన్స్ మేనేజ్మెంట్ సిస్టమ్ పోర్టల్ లో తప్పనసరిగా నమోదు చేయాలన్నారు. దీని కోసం కలెక్టరేట్ లోని ఎన్నికల విభాగం లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఉద్యోగుల వివరాలను ఫిబ్రవరి 10వ తేదీ సాయంత్రం లోపు నమోదును ఖచ్చితంగా పూర్తి చేయాలన్నారు. పోలింగ్ పర్సన్స్ మేనేజ్మెంట్ సిస్టమ్ పోర్టల్ లో ఉద్యోగుల వివరాలు నమోదు చేసే విధానాన్ని జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి బిమల్ కుమార్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా డీడీవో లకి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి పెద్ది రోజా, జిల్లా విద్యా శాఖ అధికారిణి శైలజ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అధిష్టానం ఆకాశం ఇస్తే పోటీ చేసేందుకు సిద్ధం





**టీడీపీ సీనియర్ నేత గరిమెళ్ల**

**మైలవరం టీడీపీ ఎమ్మెల్యే టికెట్ పై గరిమెళ్ల గోపాలరావు ఆసక్తి**

**ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన నాటి నుంచి అనేక సామజిక సేవలందించిన గరిమెళ్ల**

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండలంలోని కవులూరు గ్రామం మైలవరం నియోజకవర్గంపై మొదటి అవగాహన ఉన్న నాయకుడుమైలవరం ఎమ్మెల్యే అభ్యర్థిగా తన పేరును పరిశీలించాలని పార్టీ అధిష్టా నానికి విజ్ఞప్తి చేసిన గరిమెళ్ళ విద్యావంతుడు, సహనశీలి, ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగు దేశం పార్టీ పై ఉన్న మమకారంతో రైల్వేలో ఉన్నత ఉద్యోగాన్ని వదులుకొని, టీడీపీ జెండాను మోస్తూ తన సొంత నిధులు లక్షల రూపాయలు వెచ్చించి మైలవరం నియోజకవర్గంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహి స్తూ పార్టీ పటిష్టతకు ఎనలేని సేవలు అందిస్తున్న సీనియర్ నాయకులు, ఉమ్మడి కృష్ణాజిల్లా పార్టీ ఆర్గనైజింగ్ మాజీ సెక్రటరీ గరిమెళ్ళ గోపాలరావు మైలవరం నియోజకవర్గం నుంచి టీడీపీ తరుపున ఎమ్మెల్యే టికెట్ ఆశి స్తున్నారు. ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు ఒక అవకాశం కల్పించాలని పార్టీ అధిష్టానానికి గరిమెళ్ళ గోపాలరావు విజ్ఞప్తి చేశారు. కమ్మ సామాజిక వర్గానికి చెందిన గరిమెళ్ళ గోపాలరావు స్వస్థలం ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండ లం, కవులూరు గ్రామం. ఎం.ఏ ఎకనామిక్స్ పూర్తిచేసి సౌత్ సెంట్రల్ రైల్వేలో ఉన్నత ఉద్యోగంలో చేరాడు. నందమూరి తారక రామారావు తెలుగు దేశం పార్టీ స్థాపించడంతో గరిమెళ్ళ గోపాలరావు తన ఉన్నత ఉద్యోగానికి వాలంటరీ రిటైర్మెంట్ ప్రకటించి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మైలవరం నియోజకవర్గంలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా గరిమెళ్ళ గోపాలరావు తక్షణమే స్పందించేవారు. ప్రజలతో కలిసి ఆ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసేవారు. కవులూరు గ్రామంలో సొంత నిధులు వెచ్చించి రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం, పేదలకు దుస్తులు పంపిణీ, పార్టీ కార్యక్రమాలకు సంబంధించి పార్టీ ప్రచారంలో కరపత్రాలు పంపిణీ, గోడ పత్రికలు, గోడలపై పెయింటింగ్స్ ఇలా అనేక సామజిక సేవాకార్యక్ర మాలు నిర్వహించేవారు.మైలవరం నియోజక వర్గంలో గత 20 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ బలోపేతనికి కృషి చేయడం, సార్వత్రిక ఎన్నికల్లోనూ పార్టీ గెలుపులో గరిమెళ్ల క్రియాశీలక పాత్ర పోషించి ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.పార్టీకి తాను అందించిన సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం మైలవరం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు ఒక అవకాశం కల్పించాలని గరిమెళ్ళ గోపాలరావు కోరుతున్నారు.



### గంగాధరపురం, చినఎరుకపాడులో

## బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ



**గుడివాడ, మేజర్ న్యూస్:** బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం కింద టీడీపి నాయకులు గుడివాడలోని గంగా ధరపురం, చినఎరు కపాడులో గురువారం పర్యటించారు. ఇంటిం టికీ తిరిగి టిడిపి మేనిఫెస్టో అంశాలను తెలియజేసి వచ్చేఎన్నికల్లో చంద్ర బాబు నాయుడిని ముఖ్యమంత్రి చెయ్యాలని కోరారు. అభివృద్ధిని పట్టించు కోకుండా గత 20ఏళ్లుగా గుడివాడ ప్రజలను మోసంచేస్తున్న ఎమ్మెల్యే కొడాలి నానిని ఇంటికి పంపి, వెనిగండ్లను గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారమునకు వచ్చిన వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి, టీడీపీ - జనసేన నాయకులకు గంగాధరపురం సెంటర్లో ఘన స్వాగతం లభించింది. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించి పర్యటన ప్రారం భించారు. కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో మహిళలు రాముతో సమావేశమై తమ సమస్యలు తెలియచేశారు. చినఎరుకపాడు పర్యటనలో అష్టలక్ష్మి దేవాలయం వద్ద రాము, నాయకులకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, జనసేన అధ్యక్షుడు ఇంటూరి గజేంద్ర, జిల్లా కార్యదర్శి పేర్ని జగన్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సాయన పుష్పవతి, పార్టీ నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, గుత్తా చంటి,కొడాలి రామరాజు, యార్లగడ్డ సుధారాణి, లింగం ప్రసాద్, కంచర్ల సుధాకర్, లింగం నాగభూషణం, నిమ్మగడ్డ సత్యసాయి, గడ్డం ప్రకాష్ దాస్, ఎస్.ఎస్ నాయుడు, గ్రామ టిడిపి నాయకులు బండ్ల వెంకన్న, సురేంద్ర,కొండలు గుజ్జాల మూడు గాంధీ, తెనాలి కృష్ణమూర్తి, సూరగని సూరిబాబు, కనకదుర్గయ్య, ఫణి, సీతయ్య, ఆది, కృష్ణారావు,లోకేష్, మురాల శ్రీనివాసరావు, సాంబశివరావు, సోమేశ్వరరావు,జనసేన గుడివాడ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, నాయకులు రామిశెట్టి నవీన్ కుమార్, కాకర్ల నవీన్, గుడివాడ నియోజకవర్గ టిడిపి జనసేన పార్టీల ముఖ్య నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ, అనుబంధ విభాగాల నేతలు, జనసేన పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, స్థానిక ప్రజానీకం పాల్గొన్నారు.

## 2,3 వ తేదిల్లో కరెంటు రీడింగ్ తీసి బిల్లులు ఇవ్వాలి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ప్రతి నెల 2,3 వ తేదిల్లో కరెంటు బిల్లులు రీడింగ్ తీసి బిల్లులు ఇవ్వాలని జనసేన,తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సభ్యు లు చెన్నగిరి సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో కోరారు. అవనిగడ్డ గ్రామంలో ప్రతి నెల 2,3 వ తేదిల్లో రీడింగ్ తీసి కరెంటు బిల్లు ఇవ్వడం జరు గుతుందని, ఈ నెల 8 వ తేది వచ్చినప్పటికి కరెంటు రీడింగ్ తీసిన బిల్లులు ఇవ్వలేదని, దీని మూలంగా స్లాబ్ రేటు ఎక్కువ వ్యత్యాసం కనబడి బిల్లు ఎక్కు వ చెల్లించాల్సి వస్తుందని, దీని మూలంగా వినియోగదారులు నష్టపోతున్నార న్నారు. ఈ విషయంపై విద్యుత్ ఎఇ దృష్టికి తీసుకువెళ్ళగా ఈ రోజు బిల్లులు ఇస్తామని చెబుతూ కాలాయాపన చేస్తూ ఆరు రోజులు గడిచిపోయిందని, విని యోగదారుల వినియోగాన్ని బట్టి 15 యూనిట్ల నుండి 30 యూనిట్ల వరకు తగ్గించి బిల్లులు ఇవ్వాలని అట్లు కానీ పక్షంలో మొత్తం రీడింగ్ బిల్లు వేసే సందర్భంలో జనసేన పార్టీ తరుపున సబ్ స్టేషన్ దగ్గర నిరసన కార్యక్రమం చెపడతామని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు.

## కృష్ణా విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగంలో అతిథోపన్యాసం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కృష్ణా విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభా గంలో గురువారం అతిధి ఉపన్యాసంల క్రమంలో భాగంగా శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగ అధిపతి ప్రొఫెసర్ సి.సురేష్ రెడ్డి "రసాయన శాస్త్ర పరిశోధనలతో భవిష్యత్తు" అనే అంశంపై కీలకోపాన్యాసం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం భారతదేశం, ప్రపంచంలోనే అగ్రగామి దేశాలతో రసాయన శాస్త్రం లో పోటీ పడుతుందని, రానున్న రోజుల్లో రసాయనశాస్త్ర పరిశోధనల తో ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా ఎదగబోతుందని వ్యాఖ్యానించారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్నటు వంటి విద్యార్థి లోకం పుస్తక పఠనం కి దూరమవుతుందని విద్యార్థులంతా కచ్చితంగా పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని పుస్తకాలు చదవడం వల్లే మంచి విషయపరిజ్ఞానం వస్తుందని పరిశోధనలో ముందుకు రాణించగలుగు తారని ఆయన వివరించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలో ఆర్గానిక్ కెమిస్ట్రీ, అనలైటికల్ కెమిస్ట్రీ చదువుతున్నటువంటి మొదటి, రెండో సంవత్స విద్యార్థిని, విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ప్రొఫెసర్ సి సురేష్ రెడ్డి తో వారి సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ డీన్ ఆఫ్ సైన్సెస్ ప్రొఫెసర్ ఎంవీ బసవేశ్వరరావు, కళాశాల ఆర్ట్స్ అండ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొ. వై.సుంధ్ర కృష్ణ, కెమిస్ట్రీ విభాగాధిపతి డా.డి.రామశేఖర రెడ్డి, రసాయణ శాస్త్ర విభాగ, రీసెరచ్ పండితులు పాల్గొన్నారు.

## సరోజినీ కుటుంబానికి రూ.5లక్షల భీమా చెక్కు పంపిణీ



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** రూరల్ మండల పరిధి రామవరప్పాడు గ్రామశివారు నెహ్రునగర్‌లో ప్రమాదవశాత్తు మరణిం చిన సంకు సరోజినీ కుటుం బానికి రూ.5,00,000ల భీమా చెక్కు బుధవారం పంపిణీ చేసినట్లు రూరల్ మండలం జనసేన పార్టీ అధ్యక్షులు పొదిలి దుర్గా రావు తెలిపారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ జనసేనపార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా చెక్కుల పంపిణీ కార్యక్రమం భాగంలో సరోజిని కుటుం బాన్ని కూడా చెక్కు అందజేసినట్లు తెలిపారు. సరోజిని మరణించిన నాటి నుంచి, ఆమె కుటుంబాన్ని పరామర్శించి, వెన్నుదండగా నిలిచి, జనసేన తరపున భీమా వచ్చే వరకు అన్ని రకాలుగా సహాయ, సహకారాలు అందిం చిన జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, నియోజకవర్గ సమన్వయకర్త చల మలశెట్టి రమేష్ బాబుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోల సతీష్ కుమార్, రామవరప్పాడు గ్రామ అధ్యక్షులు రత్నం నాగేశ్వ రరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్లపై ఉక్కుపాదం




**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఆశావర్కర్లపై పోలీసులు ఉక్కువాదం మోపారు. అవనిగడ్డ బస్ స్టాండ్‌లో పోలీసులు డిఎస్పీ మురళీకృష్ణ ఆద్వర్యంలో,సిఐ త్రినాధ్‌లు, ఎస్.ఐ రమేష్‌ల పర్యవేక్షణలో పోలీసులు వలయాకారంలో ఏర్ప డి ఆశావర్కర్లను విజయవాడ వెల్లకుండా నిరోదించారు. ఆశావర్కర్ల డిమాం డ్‌లను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఎపి ఆశావర్కర్ల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం విజయవాడలో నిర్వహిచ తలపె ట్టిన నిరసన కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఆశావర్కర్లను వెల్లకుండా అడ్డుకునేందుకు ఇప్పటికే పోలీసులు ముందస్తు నోటీసులు జారీ చేయగా సిఐ, ఎస్.ఐ ల ఆద్వర్యంలో వేకువ జామునే బస్ స్టాండ్‌ను వారి ఆద్వర్యం లోనికి తీసుకుని విజయవాడ వెళ్ళకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేశారు. బస్‌స్టాండ్‌తో పాటు పులిగడ్డ చౌరస్తా,తదితర ప్రాంతాల్లో గట్టిగా నిఘా ఏ ర్పాటు చేసి బస్సులు, వాహనాలను ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. సమస్యలను పరిష్కరించవలసిన ప్రభ్వుం పరిష్కరించకపోగా నిర్బందాలతో ఉద్యమాలను అణచి వేయాలని ప్రయత్నం చేయడం ప్రభుత్వ నిరంకుశత్వా నికి నిదర్శనం అని పలువురి ఆశావర్కర్లు పేర్కొంటున్నారు. తమ న్యాయ మైన డిమాండ్‌ల కోసం ప్రభుత్వానికి ఎన్ని మార్లు విమర్శించినప్పటికి ఏమాత్రం పట్టించుకోకపోగా విజయవాడలో నిర్వహించ తలపెట్టిన దర్నాని విచ్చిన్నం చేయలనే ప్రయత్నం చేయడం దుర్మార్ఘం అశావర్కర్లు బహిరంగంగానే పేర్కోంటున్నారు.

## బాలశౌరితో రాయపూడి ఆత్మీయ కలయిక



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మచిలీప ట్నం పార్లమెంటు సభ్యులు, జనసేన నాయకులు వల్లభనేని బాలశౌరితో ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు ఆత్మీ య కలయిక గుంటూరులో జరిగిం ది. గురువారం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి గుంటూరు నివా సంలో బాలశౌరి కుమారుడు అను దీప్‌లను కలిసారు. గత నెలలో వైసిపికి రాజీనామా చేసిన బాలశౌరి ఈ నెల 4న జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరిన విషయం అందరికి తెలిసిన విషయమే అని, మంచి మనిషి, మృదుస్వభావి, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎంతో చొరవ తీసుకుని ప్రజలకు అండగా ఉండే గొప్ప వ్యక్తి జనసేన పార్టీలో చేరడం సంతోషకరం అన్నారు. ఈ సందర్భంగా బాలశౌరిని దుసాలువాతో సత్కరించి భవిష్యత్తులో జనసేన పార్టీకి అండగా ఉంటూ పార్టీని మరింత బలోపేతం చేసి అవనిగడ్డ నియో జకవర్గంలో ప్రధాన సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. అందుకు స్పందించిన బాలశౌరి నియోజకవర్గ ప్రజలకు జనసేన పార్టీకి అండగా ఉంటూ తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు ఆళ్ళమళ్ళ చందు, పట్టణ కార్యదర్శి అన్నపరెడ్డి ఏసుబాబులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ అంతా... అంకెల గారడీ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మంత్రి బుగ్గన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ అంతా అంకెల గారడీల ఉందని తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు అన్నారు. గురువారం ఆయన తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ బడ్జెట్ అంతా అంకెల గారడీ అని బడ్జెట్ అంచనాలు కొండంతా ఖర్చులు పెసరంతా అని 13 వేల కోట్ల రెవెన్యూ లోటును 44 వేల కోట్లకు పెంచిన ఘనత వైసిపి ప్రభుత్వానిది అని, 35 వేల కోట్ల ద్రవ్య లోటును 60 వేల కోట్లకు పెంచిన ఘనత బుగ్గన్నదే అని పన్నులు బాదుడు తప్ప బడ్జెట్‌లో కొత్త అంశాలు ఏమీ లేవన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్ర ప్రదేశ్‌గా మార్చిన ఘనత జగన్ అండకోదే అన్నారు. ప్రస్తుతం ఏపి అప్పులు 11. 58 లక్షల కోట్లు వైయస్ఆర్‌సిపి హాయాంలో రెడ్డింపు అయ్యాయని, 2019 లో టిడిపి ప్రభుత్వం తీసుకున్న దానికన్నా 4 రెట్లు అప్పు పెరిగిందని, మద్యం బాండ్లు 16 వేల కోట్లు, కార్పోరేషన్ హామీలు 1,10,603 కోట్లు డిస్కాం బకాయిలు 27.284 కోట్లు, కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు 95,400 కోట్లు అని, వైసిపి హాయాంలో తీసుకువచ్చిన ప్రతి స్కీమ్ ఒక స్కామ్‌గా మారి రిజిస్ట్రేషన్ ఛార్జీలు భారీగా పెంచిన జగన్ సర్కార్ విద్యుత్ చార్జీల వడ్డనలో ఎక్కడ రాజీ పడలేదని, ఇప్పటి వరకు విద్యుత్ చార్జీలు 6 పర్యాయాలు పెంచిందని, సబ్ చార్జీల పేరుతో మరింతగా పేద ప్రజల మీద వడ్డింపు జరిగి ఆక్వా రంగాన్ని అదోపాతాలానికి నొక్కిన బుగ్గన్న యూనిట్ విద్యుత్‌పై 2 రూపాయలు వడ్డించారన్నారు. వైసిపి ప్రభుత్వం అవినీతిలో పూర్తిగా కూరు కుపోయిందని, విద్యార్థులకు ఇచ్చే ట్యాబ్‌లలో వెయ్యి కోట్ల అవినీతి, నాడు – నేడు పేరుతో స్కూల్స్‌కి రంగులే వేసి 3 వేల కోట్లకు అవినీతికి పాల్పడిందన్నారు. బడ్జెట్‌లో భారీ కోతలు విధించిందని, మద్యం మీద ఆధార పడిన జగన్ మద్యం మీద వచ్చే డబ్బుతో జగన్ ప్రభుత్వం నడుస్తుందని, నాశీరకం మద్యంతో 30 వేల మందిని పొట్టన పెట్టుకున్న జగన్ సర్కార్ మద్యం తయారు చేసేది డిస్టిబ్యూట్ చేసేది, రిటైల్‌గా అమ్మేది జగన్ గ్యాంగ్ (జగన్ అండ్‌కో బ్యాచ్) అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎస్.సి సెల్ జిల్లా నాయకులు మాచవరపు ఆదినారాయణ, మేడికొండ విజయ్, ఘంటశాల రాజామోహన్‌రావు, బచ్చు రఘునాథ్, యలవర్తి చిన్న, చందన రంగారావు, కంచర్ల ఆనంద్, కౌతవరపు వెంకటేశ్వరరావు, రాజబాబు, రేపల్లె అంకీనీడులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రారంభం కానున్న మాఘమాసం పెళ్ళిళ్లు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మాఘమాసం ప్రారంభం కానుండటంతో పెళ్ళి సందడ్లు నెలకొంటున్నాయి. పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతల్లో సన్నాయి మేళాలు మ్రోగనున్నాయి. ఈ నెల 11 వ తేది నుండి మాఘమాసం ప్రారంభం కానుండటంతో వివాహా ముహుర్తాలు మాఘమాసంలో 13,14,17,18,24,28, మార్చ్ 2,3 తేదీలలో ముహుర్తాలు ఇప్పటికే నిశ్చం అయ్యాయి. పాల్గోన మాసంలో మార్చ్ 15,17,20,22,24,25,27,28,30 లతో పాటు ఏప్రిల్ 3,4 తేదీలలో చైత్రమాసం ఏప్రిల్ 9,18,19,20,21,22,24,26 తేదీలలో ముహుర్తాలు నిశ్చయం కాగా, ఏప్రిల్ 28 వ తేది నుండి మూడం రావడంతో వివాహాలకు బ్రేకులు పడ్డాయి. మాఘమాసం వచ్చేసింది మ్రోగించండి బజంత్రీలు అంటూ పురోహితులు సిద్దం అవుతున్నారు. మాఘమాసం ప్రారంభం కానుండటంతో శుభ గడియలు వచ్చేశాయి. దీంతో ముహుర్తాల సీజన్ కావడంతో ఇప్పటికే కళ్యాణ మండపాలకు గిరాఖి పెరగడంతో డెకరేషన్, క్యాటరింగ్ సిబ్బంది బిజి బిజి అయిపోయారు. ఈ పెళ్ళిళ్ల సీజన్‌లో అన్నీ రకాల వృత్తుల వారికి చేతి నిండా పని దొరికి నాలుగు రాళ్ళు వెనకేసుకునే అవకాశాలు ఉండటంతో అందరూ బిజి బిజి అయిపోయారు.

## నందిగామలో ఆశా వర్కర్స్ నిర్బంధం



**నందిగామ, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ :** ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 8వ తేదీన విజయవాడలో జరిగే ధర్నా కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లాలో ఉన్న ఆశా వర్కర్లను వెళ్ళనివ్వకుండా ఇళ్ల దగ్గరికి వెళ్లి డ్యూటీ చేసే దగ్గరికి వెళ్లి ముందస్తు నోటీసులు ఇవ్వడం బెదిరించడం ఇళ్ల దగ్గర మగ పోలీసులతో హౌస్ అరెస్ట్ చేయడం చాలా దుర్మార్గం అని సిఐటియు జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్ డిమాండ్ చేశారు. గురువారం నందిగామ పోలీసులు ఆశా వర్కర్ల ను అరెస్టు చేసి నందిగామ పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసులు దౌర్జన్యము ను ఆశా వర్కర్స్ ఖండించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్ మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యల్ని పరిష్కరించవలసిన ప్రభుత్వాలు పరిష్కరించకపోగా, నిర్బంధాలతో ఉద్యమాలను ఆపాలని ప్రయత్నం చేయటం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం అని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్ల కోసం ప్రభుత్వానికి అనేకసార్లు విన్నవించుకున్నప్పటికీ ఏమాత్రం పట్టించుకోకపోగా విజయవాడలో జరిగే ధర్నాని విచ్ఛిన్నం చేయాలని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయటం చాలా దుర్మార్గమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు తిరుమల దేవి, మార్త మ్మ,అమృత, సుజాత,ప్రేమీల.కవిత, తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి వచ్చిన వెంటనే 15 వేల మందికి ఇళ్ల స్థలాలు



**గన్నవరం (ఉంగుటూరు), ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ :** టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గన్నవరం నియోజకవర్గంలోని అర్హులైన 15 వేల మందికి ఇళ్ల స్థలాలు ఇస్తామని గన్నవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. ఉంగుటూరు మండలం ఇందుపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం బాబు షూరిటీ – భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గం లో అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు దక్కలేదని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులందరికీ ఇళ్ల స్థలాలు చంద్రబాబు నాయుడుని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. కుల మతాలు రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తానని హామీ ఇచ్చారు. లబ్ధిదారులు దరఖాస్తులు అందజేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్ అంకెల గారడి తప్ప ప్రజలకు ఉపయోగపడేలా లేదన్నారు. రూ.13000 కోట్ల రెవిన్యూ లోటును రూ.44 వేల కోట్లకు రూ.35 వేల కోట్ల ద్రవ్య లోటును రూ.60 వేల కోట్లకు పెంచిన ఘనత బుగ్గన రాజేంద్రప్రసాద్ చలువే అని ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మార్చిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కిందన్నారు. పన్నుల బాదుడు తప్ప బడ్జెట్లో కొత్త అంశాలు లేవని వెంకట్రావ్ విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రం అప్పులు రూ.11.58 లక్షల కోట్లని ఇందులో కాంట్రాక్టర్ ల పెండింగ్ బిల్లులు రూ.95,400 కోట్లు ఉన్నాయని తెలిపారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యవసర వస్తువులు ధరలతో పాటు అన్ని రకాల ధరలు పెరిగాయని, విద్యుత్ బిల్లులు, రిజిస్ట్రేషన్ చార్జీలు భారీగా పెంచారని ప్రభుత్వం పై మండిపడ్డారు. విద్యుత్ ఛార్జీలు ఇప్పటికే 7 సార్లు పెంచారని గుర్తు చేశారు. రైతు భరోసా లబ్ధిదారుల సంఖ్య తగ్గించడంతోపాటు సున్నా వడ్డీ పంట రుణాలను రూ. 5 లక్షల నుంచి రూ.3 లక్షల కుదించారని ప్రభుత్వంపై యార్లగడ్డ ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి స్కీము ఒక స్కామ్ గా మారిందని విమర్శించారు. ఈ దుస్థితిలో మార్పు రావాలన్న, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలంటే రాష్ట్రంలో టీడీపీ అధినేత చంద్రబాబు అధికార పగ్గాలు చేపట్టాలన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని వెంకట్రావ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త చాలామలశెట్టి రమేష్ బాబు, సాగునిటీ సంఘాల అధ్యక్షులు ఆళ్ళ గోపాలకృష్ణ టీడీపీ మండల మహిళా అధ్యక్షురాలు మండవ రమ్య కృష్ణ ఉంగుటూరు మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గుడ్డేటి సుమతి టీడీపీ పార్టీ మండల అధ్యక్షుడు అరుమాళ్ళ కృష్ణ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి ఆళ్ళ హనుక ఇందుపల్లి పార్టీ అధ్యక్షుడు చల్లగొళ్ల లక్ష్మణరావు సెక్రటరీ తుమ్మల రఘు, నూతక్కి బెనర్జీ ఇందుపల్లి యోహాను, చల్లగొళ్ల సందీప్, వేణిగళ్ల రాంబాబు, చిలకపాటి ప్రసాద్, వేణిగళ్ల సీతయ్య, ఉయ్యూరు మురళి, జనసేన టీడీపీ వీరమహిళలు పాల్గొన్నారు.

# ప్రజలకు చేసిన మంచిని అడిగే ఓట్లు అడుగుతాం

**చంద్రబాబులా మాయమాటలు చెప్పాల్సిన ఖర్మ తమకు లేదు**

**గుడ్లవల్లేరులో సచివాలయం, ఆర్బీకే, హెల్త్ క్లీనిక్ ల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కొడాలి నాని**





**గుడివాడ, మేజర్ న్యూస్:** ప్రజలకు చేసిన మంచిని అడిగే ఓట్లు అడుగుతామని, చంద్రబాబులా మాయమాటలు చెప్పాల్సిన ఖర్మ తమకు లేదని ఎమ్మెల్యే కొడాలి వేంకటేశ్వరరావు(నాని) పేర్కొన్నారు. గుడ్లవల్లేరులో సచివాలయం, ఆర్బీకే, హెల్త్ క్లీనిక్ భవనాలను ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. తొలుత గ్రామ సెంటర్లో ఎమ్మెల్యే కొడాలి నానికి వైసిపి నేతలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన రహదారి గుండా ర్యాలీగా వస్తూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆర్.సి.యం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం జడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే కొడాలి నాని ప్రభుత్వ కార్యాలయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గ ప్రజల కోసం 14 కాలంలో సీఎంగా చంద్రబాబు ఒక్క ఎకరా అయిన సేకరించారా అని ప్రశ్నించారు. ఈ విషయమై తన ఛాలెంజ్ కు బదులు చెప్పలేని టిడిపి నేతలు, రోడ్లపై తిరుగుతూ తమ నాయకుడు మాదిరే కల్లబొల్లి మాటలకే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. సీఎం జగన్ ప్రజల మంచి కోసం చేసిన కార్యక్రమాలను చూసి ప్రతి ఒక్కరు తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై ఉన్న బటన్లు నొక్కి వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక, ఎంపీపీ సురేష్, వైస్ ఎంపీపీ సాయన రవి, వైసీపీ నాయకులు కోటప్రోలు నాగు, పాలేటి చంటి, ఉప్పాల రాము, పడమటి సుజాత,వేమవరం కొండలమ్మ దేవస్థానం చైర్మన్ శేషం గోపి, మాజీ చైర్మన్ తాళ్లూరు మాధవ్, పిఏసిఎస్ అధ్యక్షుడు దుగ్గిరాల శేషుబాబు, వ్యవసాయ సలహా కమిటీ జిల్లా డైరెక్టర్ పెన్నేరు ప్రభాకర్,గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, వైసిపి జిల్లా యూత్ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ,ఎంపీటీసీ పెనుమాల పూర్ణిమ,రంగారావు, దుగ్గిరాల శేషుబాబు, దోకిపర్రు రామిరెడ్డి, వడ్లమన్నాడా గోపి, గుదే రవి,మండల పరిధిలోని వెలాధిమంది డ్వాక్రా సంఘాల మహిళలు, ప్రభుత్వ శాఖల అధికారులు, మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,, అభిమానులు, సచివాలయ కన్వీనర్ లు, గృహ సారధులు తదితరులు పాల్గొన్నారు.

# తిరునాళ్ల ఉత్సవాలను సక్రమంగా నిర్వహించాలని నిరసన



**నందిగామ, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ :** వేలకోట్ల రూపాయలు ఆస్తులు ఉన్న రామలింగేశ్వర స్వామి ఎప్పుడు చూసినా ఉత్సవాల సమయంలో ప్రజల డబ్బుతోనే మమ అంటూ అధికారులు ప్రయత్నం చేస్తున్నారని హిందూ సంఘాలు ఆరోపించినా దేవాలయ అధికారులకు చీమకుట్టినట్టైన ఉండలేదని బిజెపి నియోజకవర్గ కన్వీనర్ సీతారామయ్య అన్నారు. స్థానిక రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద రేపు 23వ తేదీ జరగబోవు రథం తిరణాలకు ఇవాల్టి వరకు రథమును రిపేర్ చేయించుకోవటం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక ఆర్యవైశ్య నాయకులు నకరికంటి నరేష్ కుమార్ మాట్లాడుతూ క్రిందటి సంవత్సరం కూడా పది రోజుల ముందు 30 లక్షలు ఖర్చుపెట్టి తీసుకొచ్చిన కొత్త రథం మూడు గంటల్లోనే విరిగి కూర్చొని ప్రజలను భక్తులను భయభ్రాంతులకు గురి చేసిందన్నారు. నేడు అధికారులకు విషయం తెలిసిన తిరిగి అదే పద్ధతిలో ఇంకొక మూడు రోజుల్లో రథం తయారవుతుందని చెప్పటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో క్రమంలో ఎన్టీఆర్ జిల్లా స్పోక్స్ పర్సన్ కేదార్నాథ్ శర్మ, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కొత్త సాంబశివరావు, దళిత మోర్చా నాయకులు కటుకూరి సుందర్రావు మహిళ మోర్చ నాయకురాలు శ్రీదామ కృష్ణకుమారి,సీనియర్ నాయకులు మొక్కపాటి నరసింహారావు మహంకాళి కోటేశ్వరరావు అనుముల నరేంద్ర ఊటుకూరి సత్యనారాయణ గుప్తా కరెంటు పంతులుగారు, స్వామి, మునంగి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం మంచి నీటి సరఫరా ప్రజలకు కల్పించాలి

### ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలి

### మేయర్ రాయన భాగ్యలక్ష్మి

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** మంచి నీటి సరఫరాలో ఎటువంటి జాప్యం ఉండకూడదని 24/7 మంచినీటి సరఫరా ప్రజలకు ఉండాలని విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలిసి గురువారం ఉదయం క్షేత్రస్థాయిలో 31వ డివిజన్లో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని నిరంతరం పారిశుధ్య నిర్వహణ జరుగుతూ ఉండాలని, కాలువలో పూడికలు నిరంతరం తీస్తూ ఉండాలని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలు, వర్షపు నీరు వెళ్లే కాలువలు పరిశీలించి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కొత్త పైపులైన్లు వేయటం కోసం తవ్విన రోడ్డును నాణ్యత ప్రమాణాలతో ఎప్పటికప్పుడు పునరుద్ధీకరిస్తూ ఉండాలని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రజలకు దోమల సమస్య దూరం చేసేందుకు జరుగుతున్న యాంటీ లార్వే ఆపరేషన్స్ నిరంతరం తీవ్ర స్థాయిలో జరిపించి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని అన్నారు. అనధికార ఆక్రమణలను తొలగించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేయర్ రాయన భాగ్యలక్ష్మి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో పాటు 31 డివిజన్ కార్పొరేటర్ పెనుమత్స శిరీష, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి. రత్నావళి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ రామకోటేశ్వరరావు, సుప్రింటెంటింగ్ ఇంజనీర్ రామ్మోహన్ రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 2 శ్రీనివాస్, బయాలజిస్ట్



సూర్య నాయక్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# 100కోట్ల క్లబ్‌లో ఏపీ బ్రాహ్మణ కో- ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ

**విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి :** ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ అనుబంధ సంస్థ" అయిన "ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ కో- ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్" సభ్యులకు పంపిణీ చేసిన నికర ఋణాలు రూ.100 కోట్లకు, టర్నోవర్ రూ.190 కోట్లకు చేరుకొని ప్రగతిపథంలో పయనిస్తున్నదని ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ కో- ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ చైర్మన్ వి.ఎ.ఆర్.కె. ప్రసాద్ తెలిపారు. బ్రాహ్మణుల ఆర్థిక అవసరాలు తీర్చడంలో, అతి తక్కువ వడ్డీకి ఋణాలు అంద చేయటంలో ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ముందంజలో ఉందన్నారు. ఇప్పటికి 75,000 మందికి పైగా సభ్యులతో, 16 శాఖలతో రూ. 32 కోట్ల సభ్యుల డిపాజిట్లతో కొనసాగుతూ సభ్యత్వపరంగా రాష్ట్రంలోనే అతి పెద్ద ప్రాథమిక పరపతి సంఘంగా సొసైటీ గుర్తింపు సాధించింది. సొసైటీ ద్వారా వివిధ రకాల ఋణాలను బ్రాహ్మణుల ఆర్థిక అవసరాలు తీర్చటానికి అతి తక్కువ వడ్డీపై సులభతరంగా మంజూరు చేయటం జరిగిందన్నారు. ఇందులో మహిళాసాధికారత కోసం "అరుంధతి" గ్రూపు ఋణ పథకం ద్వారా 2019-2020 నుండి 2023- 2024 ఇప్పటి వరకు 7,526 బ్రాహ్మణ మహిళా గ్రూపులకి (22,578 మందికి) ఋణాలు రూ.50.25 కోట్లు, పురుషుల స్వయం ఉపాధికి "వశిష్ట" గ్రూపు ఋణ పథకం ద్వారా 4,523 గ్రూపులకు (13,569 మందికి) రూ. 26.85 కోట్లు ఋణాలు మంజూరు చేయటం జరిగిందన్నారు. పురోహితులు ఆర్థికంగా నిలదొక్కుకొనేందుకు "పురోహిత మిత్ర" పథకం క్రింద నలుగురు పురోహితులు గల ఒక్కొక్క గ్రూపుకి రూ.1,60,000 చొప్పున 2019-2020 నుండి 2023- 2024 ఇప్పటి



వరకు 1325 గ్రూపులకి (5300 మంది పురోహితులకి) రూ. 25.88 కోట్ల రూపాయలు ఋణాలు మంజూరు చేయటం జరిగిందని తెలిపారు. సకాలంలో చెల్లించిన వారికి రెండవసారి రూ.3,20,000 చొప్పున ఋణాలు మంజూరు చేయటం జరుగుతున్నదన్నారు. "అర్చకమిత్ర" పథకం ద్వారా 157 మంది అర్చకులకు 5.12 కోట్లు, "సత్యదేవ సేవ మిత్ర" పథకం ద్వారా 181 మంది అన్నవరం వ్రత పురోహితులకు 5.48 కోట్లు ఋణాలు మంజూరు చేయటం జరిగిందని చెప్పారు. బ్రాహ్మణులలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను తయారు చేసేందుకు ఒక్కొక్కరికి రూ.2,00,000 చొప్పున ఇప్పటికి 902 మందికి రూ.17.67 కోట్ల రూపాయలు "బ్రాహ్మణ బిజినెస్ లోన్" క్రింద మంజూరు చేయటం జరిగిందని, సకాలంలో చెల్లినచిన వారికి రెండవ ఋణం క్రింద రూ.5.00 లక్షల ఋణం మంజూరు చేయడం జరుగుతుందన్నారు " ఆచార్య మిత్ర" పథకం ద్వారా 580 ప్రైవేటు టీచర్లకు రూ. 2.22 కోట్లు, "సమాచార మిత్ర" పథకం ద్వారా 98 మంది జర్నలిస్ట్ లకు రూ.36.50 లక్షలు వ్యక్తిగత ఋణాలు మంజూరు చేయటం జరిగిందని, తమ ఆస్తి తనఖాపై "మార్టిగేజి" ఋణాలు 300 మందికి రూ.36.81 కోట్లు మంజూరు చేయటం జరిగిందన్నారు. ప్రభుత్వ రంగ విభాగాలలో పనిచేయు ఉద్యోగులకు "ఎంప్లాయీ పర్సనల్" ఋణాలు ఒక్కొక్కరికి వారి అర్హతపై రూ.10,00,000 వరకు 131 మందికి రూ.7.22 కోట్ల రూపాయలు మంజూరు చేయటం జరిగిందన్నారు. అలాగే ఉన్నత విద్య అభ్యసించేవారికి "విద్యా భారతి" పథకం క్రింద 2019-2020 నుండి 2023-2024 ఇప్పటివరకు 30 మందికి రూ. 1.54 కోట్లు ఋణాలు మంజూరు చేయబడును. అలాగే జగనన్న ఇల్లు మంజూరైన బ్రాహ్మణులకు, వారికి ఇళ్ళు కట్టుకొనుటకు రూ.3,00,000/- వరకు ఋణం మంజూరు చేస్తున్నాము. మధ్య తరగతి బ్రాహ్మణులకు స్థలం / ఇల్లు కొనుగోలు నిమిత్తం ఋణాలు సొసైటీ ద్వారా మంజూరు చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో సొసైటీ ద్వారా బ్రాహ్మణులకి మరింత మెరుగైన సేవలు అందించటానికి కృషి చేస్తామని తెలిపారు. సొసైటీ అభివృద్ధి లో తోడ్పాటు అందిస్తున్న పేరి కామేశ్వరరావు, చైర్మన్, ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ కు, సంఘ అభివృద్ధికి కృషి చేసిన పూర్వ చైర్మన్ లకు, సొసైటీ పూర్వ చైర్మన్ లకు, మెంబర్లకు, అధికారులకు, ఉద్యోగులకు, వివిధ బ్రాహ్మణ సంఘాలకు ప్రత్యేక ధన్యవాదాలు. నాకు సొసైటీ చైర్మన్ గా పనిచెయ్యటానికి ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 100 కోట్ల నికర ఋణాలు సాధించిన ఈ సంఘం రాబోయే 3 సంవత్సరాలలో రూ.500 కోట్ల టర్నోవర్ కు చేరుతుందని, బ్రాహ్మణుల ఆర్థిక అభివృద్ధికి విశేష కృషి చేస్తామని ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ కో- ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ చైర్మన్ వి.ఎ.ఆర్.కె. ప్రసాద్



# ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్లు వేగవంతం

**మొవ్వ మేజర్ న్యూస్:** నవరత్నాలు- అర్హులందరికీ పక్కా గృహాలు పథకం లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉచితంగా లబ్ధిదారుల పేరున రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చే ప్రక్రియను వేగవంతం చేయాలని మొవ్వ సబ్ రిజిస్ట్రార్ ఎల్. వెంకటేశ్వర్లు సచివాలయ సిబ్బందికి సూచించారు. గురువారం మండల పరిధిలోని కాజా, కోసూరు, వేములమడ, నిడుమోలు, మొవ్వ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా సబరిజిస్ట్రార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక ప్రవేశపెట్టిన పేదల ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ద్వారా లబ్ధిదారులకు సంపూర్ణ శాశ్వత హక్కు కల్పించబడుతుందన్నారు. మొవ్వ రిజిస్టర్ కార్యాలయ పరిధిలోని అన్ని గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. సచివాలయాల్లో పేదల ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పై లబ్ధిదారులకు సచివాలయ సిబ్బంది అవగాహన కల్పించి రిజిస్ట్రేషన్లు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలపై సంపూర్ణ శాశ్వత హక్కు కల్పిస్తుందని తెలిపారు. స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, యూజర్ చార్జీలు ప్రభుత్వమే భరిస్తుందని ఎవరికి ఎలాంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదని తెలిపారు. లబ్ధిదారులు సచివాలయ సిబ్బందికి సహకరించి ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని సబ్ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు లబ్ధిదారులకు పిలుపునిచ్చారు.

# అప్పులాంధ్రప్రదేశ్‌గా ఏపీని మార్చిన జగన్ అండ్ కో



**నందిగామ, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్:** పట్టణంలోని కాకాని నగర్‌లో గురువారం ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ పై మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య వారి కార్యాలయంలో ఒక ప్రకటనలో ఖండించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.13 వేల కోట్ల రెవెన్యూ లోటును.. రూ.44వేల కోట్లకు, రూ.35వేల కోట్ల ద్రవ్య లోటును రూ.60 వేల కోట్లకు పెంచిన ఘనత బుగ్గనదే అన్నారు. ప్రస్తుతం ఏపీ అప్పులు రూ.11.58 లక్షల కోట్లు, వైసిపీ హయాంలో రెట్టింపు అయిన ఏపీ అప్పులు ఉన్నాయి. వైసీపీ హయాంలో తీసుకొచ్చిన ప్రతీ స్కీము ఓ స్కామ్ గా మారింది. వైసీపీ హయాంలో ధరల పెంపు.. పన్నుల భారం పెరిగింది. విద్యుత్ ఛార్జీల వడ్డనలో ఎక్కడా రాజీపడని వైసీపీ సర్కార్. వైసీపీ ఇప్పటి వరకు 7 సార్లు పెంచింది.నాడు నేడు పేరుతో స్కూల్స్ కు రంగులు వేసి రూ. 3 వేల కోట్ల అవినీతి.జగన్ అన్న విద్యా దీవెనలో 7 లక్షల మంది విద్యార్థులకు కోత విధించారు. మద్యం మీద వచ్చే డబ్బుతో జగన్ ప్రభుత్వం నడుస్తోంది. నాసిరకం మద్యంతో 30 వేల మందిని పొట్టన పెట్టుకున్న జగన్ సర్కార్. వచ్చే ఎన్నికలలో జగన్ సర్కారును ఇంటికి పంపటానికి రాష్ట్ర ప్రజానీకం సిద్ధంగా ఉన్నారని తెలిపారు.